నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం ఫిబ్రవరి 06, 2024 www.navatelangana.com

బల్దియా ప్రజావాణికి 81 వినతులు



నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం ప్రధాన కార్యాలయంలో కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా తో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరై ప్రజల నుండి 81 వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెంది అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 9, సానిటేషన్ 9, ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ)15, టౌన్ ప్లానింగ్ 47, హార్టికల్చర్ 1 వినతులు అందజేశారు.ఇట్టి కార్యక్ర మంలో అదనపు కమీషనర్ లు అనిసుర్ రషీద్, రవీందర్ యాదవ్, ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్,సిటీప్లానర్ వెంకన్న,సెక్రెటరీ విజయలక్ష్మి, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, హెచ్ ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్‌బీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ప్రతిభాపరీక్ష




నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏఐఎస్‌బి ఆధ్వర్యంలో సోమవారం ఎల్బీనగర్ లోని విస్డమ్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ప్రతిభా పరీక్షను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాకిమ్ నవీద్ మాట్లాడుతూ పరీక్షలో వచ్చే ప్రశ్నల పట్ల విద్యార్థులకు ఉన్న సందేహాలను దూరం చేయడమే కాకుండా విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విస్డమ్ హైస్కూల్ కరెస్పాండెంట్ నేహాల్, విస్డమ్ జూనియర్ కాలేజి డైరెక్టర్ పర్వేజ్, ఏఐఎస్ బి నాయకులు ప్రవీణ, మోహన్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో బాబాయ్, అబ్బాయ్ రగడ

- 'దాస్యం' కుటుంబంలో విభేధాలు బహిర్గతం
- బీఆర్‌ఎస్‌కు అభినవ్ రాజీనామా ..?





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్‌ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ కుటుంబంలో విభేధాలు బహిర్గతమయ్యాయి. సోమవారం హన్మకొండలోని ఒక ఫంక్షన్ హాలులో 'ప్రణయన్న ఆత్మీయుల సమావేశం' పేరిట ఒక కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్‌కు చెందిన 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ బాబాయి గెలుపు కోసం పనిచేసినా, నా ఓటమికి అభినవ్ భాస్కర్ కూడా కారణమని వ్యాఖ్యానించడం పట్ల తీవ్ర మనస్తాపానికి గురైనట్లు వ్యాఖ్యానించారు. ఆత్మగౌరవం లేనిచోట వుండలేనని, త్వరలోనే నిర్ణయం ప్రకటిస్తానని వ్యాఖ్యానించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. గత కొన్నేండ్లుగా 'దాస్యం' కుటుంబంలో విభేధాలున్నట్లు ప్రచారం జరిగింది. తాజా శాసనసభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ తన అన్న ప్రణయ్‌భాస్కర్ కుమారుడు దాస్యం అభినవ్‌భాస్కర్‌ను వెంట పెట్టుకొని ప్రచారం నిర్వహించిన విషయం విదితమే. ఎన్నికల్లో ఓడిపోయిన నేపథ్యంలో వినయ్‌భాస్కర్ తన గురించి చేసిన వ్యాఖ్యలపై అభినవ్ భాస్కర్ సమావేశంలో ప్రస్తావించారు. బాబాయి కోసం మా అమ్మ త్యాగం చేసి పార్టీ టికెట్ ఇప్పించినా అనేకసార్లు మమ్మల్ని అగౌరవపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. అభినవ్ భాస్కర్ వ్యాఖ్యలు బీఆర్‌ఎస్‌లో కలకలం సృష్టించాయి.

బీఆర్‌ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ కుటుంబంలో విభేధాలు మరోమారు బహిర్గతమయ్యాయి. గత కొంత కాలంగా మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఆయన అన్న కుమారుడు 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్‌భాస్కర్‌ల మధ్య విభేధాలు కొనసాగుతున్నాయి. గత గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీచేసే విషయంలో వారి కుటుంబంలో గొడవలు జరిగాయని బహిరంగంగానే ప్రచారం జరిగింది. ఎట్టకేలకు దాస్యం అభినవ్‌భాస్కర్ 60వ డివిజన్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి కార్పొరేటర్‌గా గెలిచారు. కార్పొరేషన్ ఎన్నికల్లో అభినవ్‌ను పోటీచేయకుండా నివారించే ప్రయత్నం చేయడమే కుటుంబంలో గొడవలకు కారణంగా నాడు ప్రచారం జరిగింది. ఎట్టిపరిస్థితుల్లో పోటీచేయడానికి నిర్ణయానికి వచ్చిన అభినవ్‌ను నచ్చచెప్పే ప్రయత్నం చేసినా వినకపోవడంతో ఎట్టకేలకు వినయ్‌భాస్కర్ తనతమ్ముడు దాస్యంవిజయ్ భాస్కర్‌ను తప్పించి అభినవ్ భాస్కర్‌కు బీఆర్‌ఎస్ తరుపున పోటీ చేయడానికి సమ్మతించారు. దీంతో కుటుంబంలో కుమ్ములాటలు కొంత మేరకు శాంతించినట్టు కనిపించింది.

ఈ ఎన్నికల్లో అభినవ్‌భాస్కర్ కార్పొరేటర్ అయ్యాక తనదైన శైలిలో ప్రజలతో మమేకమతూ సేవా కార్యక్రమా లను ముమ్మరం చేశారు. తన తండ్రి ప్రణయ్‌భాస్కర్ జయంతి, వర్ధంతి ఒకేరోజుకావడంతో అనేక ప్రజా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చారు. నిరుద్యోగులకు జాబ్‌మేళా కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో అభినవ్ రాజకీయ ఆలోచనలు వేరేవున్నాయన్న సంకేతాలున్నాయి. ఈ క్రమంలో కుటుంబంలో ప్రణయ్‌భాస్కర్, వినయ్‌భాస్కర్ కుటుంబాల మధ్యమరోమారు విభేధాలు పొడసూపాయి.

నాటి నుండి..

1998లో ప్రణయ్‌భాస్కర్ మృతిచెందడంతో హన్మకొండ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. ఈ ఎన్నికల్లో ప్రణయ్‌సతీమణి సబితా భాస్కర్‌కు టీడీపీ టికెట్ ఇచ్చి బరిలోకి దింపింది. ఈ ఉపఎన్నికల్లో సబితాభాస్కర్ ఓడిపోయింది. ప్రణయ్ భాస్కర్‌పై సానుభూతి వున్నా ఓడిపోవడం వెనుక వినయ్ భాస్కర్ కుట్రవుందని అభినవ్‌భాస్కర్ భావిస్తున్నట్లు తెలుస్తుంది. మానాన్న వారసత్వాన్ని వాడుకొని రాజకీయంగా ఎదిగి మమ్మల్ని బలిపశువులను చేశారని అభినవ్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే వినయ్‌భాస్కర్ కుటుంబంతో అభినవ్‌భాస్కర్ కుటుంబం దూరంగా వుంటూ వచ్చింది. ఎన్నికలు వచ్చిన ప్రతి సందర్భంలో కుటుంబం కలిసికట్టుగా కనపడాలనే యోచనతో తాత్కాలిక సర్దుబాట్లు చేస్తూ వచ్చారు. తాజా శాసనసభ ఎన్నికల్లో వినయ్‌భాస్కర్ ఓటమి నేపథ్యంలో అభినవ్ భాస్కర్ గురించి తన సన్నిహితుల వద్ద చేసిన వ్యాఖ్యలు అభినవ్‌భాస్కర్‌కు తెలియడంతో తాడోపేడో తేల్చుకోవడానికి 'ప్రణయన్న ఆత్మీయుల సమావేశం' పెట్టారని భావిస్తున్నారు.

వినయ్‌భాస్కర్ వ్యాఖ్యల నేపథ్యంలో త్వరలోనే తన నిర్ణయాన్ని ప్రకటించనున్నట్లు చెప్పడంతో బిఆర్‌ఎస్‌లో రాజకీయ దుమారం రేగింది.

బిఆర్‌ఎస్‌కు రాజీనామా..?

60వ డివిజన్ బిఆర్‌ఎస్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ బీఆర్‌ఎస్‌పార్టీకి రాజీనామా చేసే యోచనలో వున్నట్లు తెలుస్తుంది. సోమవారం హన్మకొండలోని ఒక ఫంక్షన్ హాలులో జరిగిన ప్రణయన్న ఆత్మీయుల సమావేశంలో అభినవ్ వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని సృష్టించాయి. వినయ్ భాస్కర్ కుటుంబంలో మరోమారు విభేధాలు బహిర్గతమయ్యాయి. 1999 ఎన్నికల్లో పార్టీ టికెట్ వినయ్‌భాస్కర్‌కు ఇవ్వమని నాడు టిడిపి నాయకత్వానికి మా అమ్మ చెప్పి త్యాగం చేసిందని, తాజాఎన్నికల్లో బాబాయి గెలుపు కోసం పనిచేసినా, ఆయన ఓటమికి నేను కూడా కారణమని వ్యాఖ్యానించడం బాధ కలిగించిందన్నారు. తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దలు నన్ను పరకాల నుండి పోటీ చేయమని కోరినా, కుటుంబంలో ఐక్యత కోసం నేను వినలేదన్నారు. ఆత్మగౌరవం లేని చోట వుండే ప్రసక్తే లేదని వ్యాఖ్యానించారు. 'దాస్యం' కుటుంబంలోని విభేదాలు బిఆర్‌ఎస్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.

త్వరలో అభినవ్ భాస్కర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే విషయం చర్చనీయాంశంగా మారింది. అభినవ్‌భాస్కర్ బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతుంది.

పట్టుబడ్డ బంగారం పక్కదారి పడుతుందా..?

- సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ పాత్ర ఉన్నట్లు అనుమానాలు..
- విచారణలో తేలనున్న నిజాలు



నవతెలంగాణ-వరంగల్

నగరంలో తరుచుగా జరుగుతున్న బంగారం చోరీల్లో పట్టుబడ్డ నిందితులను మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లోని సీసీఎస్‌కు విచారణ నిమిత్తం తీసుకువచ్చి సదరు నిందితుల నుండి రికవరీ చేస్తున్నక్రమంలో వారినుండి ముందుగానే దొరికినబంగారాన్ని రాబట్టే క్రమంలో సీసీఎస్ లో పనిచేస్తున్న ఒక హెడ్ కానిస్టేబుల్ సదరు నిందితులను మచ్చిక చేసుకొని దొరికేది ఎంతైనా అందులో కొంతే రికవరీ చేసినట్టుపై ఉన్నత అధికారులకు ఎటువంటి అనుమానాలు రాకుండా తన వ్యవ హార శైలితో జరుగుతున్న తతంగాన్ని నిందితులు బయటికి చెప్పకుండా జాగ్రత్తలు తీసుకుంటూ దొరికిన దాంట్లో కొంతబంగారాన్ని గుట్టు చప్పుడు కాకుండా స్వాహాచేసి ఎవరికి అనుమానం రాకుం డా హైదరాబాదు లో తన సోదరుడు నిర్వహిస్తున్న బంగారం షాపులోకి తరలించి,ఆ షాప్ ద్వారా అనుమానం రాకుండా అమ్మించి సొమ్ము చేసుకుం టున్నాడని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. సదరు సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ ఏసీపీ దగ్గర విధులు నిర్వర్తిస్తున్నట్లు సమాచారం. దోచుకున్న మొత్తం బంగారాన్ని రికవరీ చేసే తీరు పోలీసుల పాత్ర అద్వితీయమైనప్పటికీ కంచ చేను మేస్తే కాచేది ఎవరన్నట్టు ఇలాంటి హెడ్ కానిస్టేబుల్ వ్యహారశైలిపై పలు అనుమానాలు చోటు చేసు కోవడం విచారకరమని పలువురు చర్చించుకుంటున్నారు.

సదరు హెడ్ కానిస్టేబుల్ ఈ విషయాన్ని, ఉన్నత అధికారులకు కూడా అనుమానం రాకుండా నిందితులను తమ చెప్పు చేతల్లో పెట్టుకుని ఇలాంటి తతంగమంతా నిర్వహిస్తున్నట్లు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం తెలిసిన వారు కూడా అతని ముందు ధైర్యంచాలక బయటికి చెప్పలేని పరిస్థితులు నెలకొంటున్నాయని అనుకుంటున్నారు.ఏది ఏమైనప్పటికీ ట్రాస్క్‌ఫోర్స్ అధికారులు, సంబంధిత ఉన్నత అధికారులు ఈ విషయమై నిష్పక్షపాతంగా పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తే గానీ నిజాని జాలు బయటికి రావేమో.

క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ బహుజన మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం-2024 క్యాలెం డర్‌ను మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆవిష్కరణ చేశారు. కమిషనర్‌తో పాటు అదనపు కమిషనర్ అనీసూర్‌రషీద్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్‌లు యూనియన్ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ముఖ్య సలహాదారులు వక్కల వెంకన్న, అధ్యక్షులు వక్కల రాణాసాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుద్దాలకుమార్, ప్రధాన కార్యదర్శి ఎర్ర అరుణ్, కోశాధికారి యూజీన్, ఉపాధ్యక్షులు లింగాల ప్రియాంక, కార్యదర్శి కుమ్మరి అశోక్, చిరంజీవి, పవన్, కొంగర రమేష్ ప్రదీప్, శివరామకష్ణ, అనిల్, కొర్నెల్, ఖలీల్, రాజేష్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన సుమన్ గత కొద్దిరోజులుగా లివర్ సంబంధిత వ్యాధితోబాధపడుతూ ఎంజీఎం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు అల్లం మర్రెడ్డిచేతుల మీదుగా రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, అకుల రుద్ర ప్రసాద్, కందికొండ రాజు, అనిల్, మాదాసి రాంబాబు, మహేందర్, మర్రి కాంతి, పరమేష్, మల్లేష్, తోట కమలాకర్, రాజకుమార్, దేవనాగరాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్తకు రుణపడి ఉంటా

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనకోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు జీవితాంతం రుణపడి ఉంటానని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. సోమవారం కాశిబుగ్గలో జరిగిన బీఆర్‌ఎస్ 19, 20, 21వ డివిజన్ల ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే పునాదులని, ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత తనదేనన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, డివిజన్ అధ్యక్షులు ఉమేందర్, అనిల్, ఇక్బాల్, నాయకులు గోరం టాల మనోహర్, బొట్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

బాలికలది ప్రభుత్వ హత్యలే : పెద్ది



నవతెలంగాణ-ఖానాపురం

భువనగిరి హాస్టల్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న బాలికలది ప్రభుత్వ హత్యలే అని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భువనగిరి హాస్టల్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న బాలికల్లో మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన కోడి దివ్య, మరొకరు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందినవారని, ఇద్దరు పదవ తరగతి చదువుతున్నారన్నారు. మరణించిన ఇద్దరు బాలికలు ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందినవారు కావడం చాలా బాధాకరమని అన్నారు. హాస్టల్లో ఇద్దరు బాలికలు ఏకకాలంలోఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో పాటు, పాఠశాల యాజమాన్యం పర్యవేక్షణ లోపమన్నారు. హాస్టల్‌గదిలో ఇద్దరు బాలికలు ఉరి వేసుకొని మరణించడం, తల్లిదండ్రుల అనుమతి లేకుండా శవాలను మార్చురీకి తరలించడం, సంఘటనా స్థలాన్ని పూర్తిగా పోలీసుల ఆధీనంలోకి తీసుకోవడం, ఆందోళన చేసిన వారిపై దురుసుగా ప్రవర్తించి లాఠీచార్జ్ చేయడం, ఇప్పటివరకు స్పష్టమైన కేసు నమోదు చేయకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.

ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు స్పందించి బాలికల ఆత్మహత్యలను ప్రభుత్వం బాధ్యతగా తీసుకొని వెంటనే వారి కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్ గ్రేసియా అందించి కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి మతదేహానికి నివాళులర్పించారు. వారి వెంట ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్, ఎంపీటీసీ షేక్ సుభాన్ బి.మౌలానా, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు ఉన్నారు.

ప్రత్యేక అధికారులు విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

జిల్లాలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు జవాబు దారీతనంతో పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పేర్కొన్నా రు. సోమవారం జెడ్పీకార్యాలయంలో ప్రత్యేక అధికారులకు పంచాయతీ పాలనపై జరిగిన శిక్షణా కార్యక్రమనికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై సమర్థవంతంగా విధుల నిర్వహణకు పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ ప్రత్యేక అధికారికి మూడు గ్రామపంచాయతీలు పరిశీలించే బాధ్యత ఉందని, ప్రతిరోజుఒక గ్రామ పంచాయతీ పరిశీలనచేస్తూ రోజూ చేయవ లసిన కార్యక్రమాలపై ప్రణాళికబద్ధకం వ్యవహరించాలన్నారు. గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులను సిబ్బందితో సమన్వయం చేసుకొని పనిచేయాలని తెలిపారు. వేసవిలో తాగునీటికి ఇబ్బందులు రాకుండా 'మిషన్ భగీరథ'తో తాగునీటి సరఫరా చేయాలన్నారు. ఉపాధిహామీ పథకం కింద మంజూరైన పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు, పారిశుధ్యం, నర్సరీల నిర్వహణ, మొక్కల సంరక్షణ, డంపింగ్‌యార్డు నిర్వహణ, వైకుంఠ ధామాల అభివృద్ధిపై సంబంధిత అధికారు ల సమన్వయంతో చర్యలు తీసుకుంటా మన్నారు.

రాబోవు వేసవిని దష్టిలో పెట్టుకుని నర్సరీల లో మొక్కలకు నీటి సౌకర్యం, పంచాయతీ ట్రాక్టర్స్ వాటర్ ట్యాంకర్‌లని చేసేలా చూడాలన్నారు. 7 నుంచి 15 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వం సర్క్యులర్ రిలీజ్ చేసిందని ప్రతిరోజు చేపట్టిపోయే కార్యక్రమాలపై ప్రత్యేక అధికారులకు వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేయడం జరిగిందని ప్రతిరోజు చేసే కార్యక్రమాలను గ్రూప్‌లో పోస్ట్ చేయాలన్నారు. ప్రత్యేక అధికారుల పాలన సమర్థవంతంగా నిర్వహించి ఆదర్శ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కల్పన, డీఆర్డీఏపీడీ సంపత్ రావు, మిషన్ భగీరథ ఎస్‌సీ రాములు, సంబంధిత ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమ్మె, గ్రామీణబంద్‌ను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి



నవతెలంగాణ-మట్టెవాడ

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా తలపెట్టిన సమ్మెలో ఆటో ట్రాలీ వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మిక సమ్మెను గ్రామీణ బందును జయప్రదం చేయాలని కోరుతూ ఆటో, ట్రాలీ వర్కర్స్ యూనియన్స్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ లో సంఘం జిల్లా కార్యదర్శి ఎండి.మహబూబ్‌పాషా, కార్మికుల తో కలిసి కరపత్రలను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనరామస్వామి మాట్లాడుతూ బీజేపీ ప్రజాకార్మిక విధానాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి దేశవ్యాప్తంగా జరుగు సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఆల్‌ఇండియా కో-ఆర్డినేషన్ కమిటీ భారతీయ న్యాయ సంహిత 2023లో దారుణమైన సెక్షన్ 106 (1)(2) లకు వ్యతిరేకంగా ఉద్యమించిన రోడ్డు రవాణా రంగ కార్మికులకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం కఠినమైన నిబంధనల గురించి మొదట యూనియన్లతో ప్రభుత్వం చర్చలు జరపాలని ఒత్తిడి చేయడం జరిగింది. ఇది రవాణా కార్మికులకు ఐక్యంగా పోరాటానికి నిదర్శనం రాష్ట్రంలో ఆటో క్యాబ్ లారీ డీసీఎం స్కూల్ బస్సు జీవో అంబులెన్స్ ట్రాక్టర్స్ గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్, ఆయిల్ ట్యాంకర్స్, అయ్యర్ బస్సు ట్రాలీ తదితర రవాణా రంగా కార్మికులందరూ 2024 పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో సవరణలు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ 2024 ఫిబ్రవరిన 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. మోడీ నేతత్వంలోని ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో రోడ్డు రవాణా రంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేణు సతీష్, ఎండి.అమీర్, వి.సంపత్, ఎస్.నాగరాజు, బాబా, రహమతుల్లా, ఎస్‌కే.అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయరంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్ర బడ్జెట్ : రైతు సంఘం



నవతెలంగాణ-నెక్కొండ

వ్యవసాయరంగాభివద్ధికి నిధులు, మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పదే పదే బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పినా వాస్తవ బడ్జెట్‌లో అందుకు సంబంధించిన కేటాయింపులు చేయకపోగా కార్పొరేట్లకు వ్యవసాయరంగాన్ని కట్టబెట్టేందుకు పూనుకున్నదని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు విమర్శించారు. తెలంగాణ రైతుసంఘం మండల కమిటీ సమావేశం సోమవారం నెక్కొండలో లింగాల మల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి బాబు హాజరై మాట్లాడారు. కేంద్ర మంత్రి పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి రూ.222.281 కోట్లు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ వాస్తవంగా కేటాయించింది రూ.1,17,528.79 కోట్లు మాత్రమేనన్నారు. దేశం బాగుకు పేదలు, యువకులు, మహిళలు, రైతులు మాత్రమే కీలకమని చెప్తూ రైతులకు అనేక లాభాలు, రాయితీలు కల్పించినట్లు బడ్జెట్‌లో ప్రకటించారు. పియం కిసాన్ నిధి కింద 11.8 కోట్ల మందికి సంవత్సరానికి రూ.6,000ల చొప్పున ఇస్తున్నట్లు బడ్జెట్‌లో చెప్పారు. దేశంలో 14.75 కోట్ల మంది రైతులు ఉండగా వాస్తవంగా కిసాన్ సమ్మాన్ పథకం 8 కోట్ల మందికి మాత్రమేపంపిణీజరుగుతున్నదని అన్నారు. ఫసల్‌భీమా 4 కోట్ల మందికి ఉపయోగపడుతున్నదని ప్రకటించారు. వాస్తవానికి 2.85 కోట్ల మందికి మాత్రమే ఫసల్ బీమాక్లెంలు వస్తున్నాయి. అవి కూడా జరిగిన నష్టంలో 25 శాతానికి మించడం లేదన్నారు.18 లక్షల కోట్ల వ్యాపారంలో కనీస మద్దతు ధర లభించక రైతులు ఏటా 4లక్షల కోట్లకు నష్టపోతున్నట్లు ఆర్థిక వేత్తలు తెలియజేశారు. నానో యూరియా ద్వారా ఎరువుల బ్లాక్ మార్కెట్ ఆగిపోయిందని, నానో డిఏపిని తెస్తామని బడ్జెట్‌లో చెప్పారు. లక్ష కోట్లు తగ్గించి ఎరువులు అందుబాటులోకి తెచ్చామని కేంద్రం చెప్పడం హాశ్యాస్పదమని విమర్శించారు. దేశాన్ని వ్యవసాయ దిగుమతులకు కేంద్రంగా తయారు చేస్తూ, వ్యవసాయోత్పత్తులపై కార్పొరేట్ సంస్థలకు ఆధిపత్యం కలిగే విధంగా నిధులు తగ్గిస్తున్నారని విమర్శించారు. గతంలో ఉపసంహరించుకున్న 3 నల్ల చట్టాలను మరో కోణంలో అమలు జరపడాన్ని తెలంగాణ రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తున్నది.

తక్షణమే రుణాల మాఫీతోపాటు కనీస మద్దతు ధరలను శాస్త్రీయంగా నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఉండ్రాతి రాజు, అన్నమనేని రవీందర్ రావు, తోట రామమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మాదాసి యాకూబ్ పాల్గొన్నారు.

యధేచ్ఛగా చెరువుల్లో అక్రమ మట్టి తవ్వకాలు..

- రాత్రి తవ్వకాలు..పగలు అమ్మకాలు..
- విధ్వంసమవుతున్న నీటి వనరులు..
- పోలీసులకు ఫిర్యాదు చేసినా.. మాఫీయా భేఖాతర్..



నవతెలంగాణ-నర్సంపేట

అక్రమ మట్టి తవ్వకాలతో చెరువులన్నీ విధ్వంసమౌతున్నాయి.. అధికారులు సందర్శించినా. .పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేసినా మట్టి మాఫీయా ఆగడాలు ఆగడం లేదు.. రాత్రి వేళల్లో సాగుతున్న ఈ అక్రమ తవ్వకాలకు అడ్డుఅదుపు లేకుండా పోయింది..అధికారుల ఉధాసీ నతా.. చట్ట పరిధిలో పకడ్బంధి చర్యలు చేపట్టకపోవడం వల్లనే రాత్రి తవ్వకాలు, పగలు అమ్మకాలు యధేచ్ఛగా సాగుతున్నాయనే అభిప్రాయ వ్యక్తమవుతుంది. ఇటివల వివిధ నిర్మాణాలు పుంజుకోవడంతో మట్టి డిమాండ్ విపరీతంగా పెరిగింది. చెరువుల్లో అక్రమంగా తవ్వకాలు చేయడం.. అధిక ధరకులకు విక్రయించి సొమ్ము చేసుకోవడం పరిపాటిగా మారింది. ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు చేసి ఒక్కోటిప్పర్‌కు రవాణచేసి రూ.10వేల పైగా మొరం విక్రయిస్తున్నారు. పట్టణానికి సమీపంలోని రాజుపేట ఏజెన్సీ పరిధిలోని దామెర చెరువు మట్టి మాఫీయా చేతిలో విధ్వంసంగా మారడం రైతులను ఆందోళనకు గురిచేస్తుంది. ఇటివల తవ్వకాలు చేస్తున్నారని ఫిర్యాదుల మేరకు తహశీల్దార్, నీటిపారుదల ఇంజనీరింగ్ అధికారులు సందర్శించారు. జేసీబీ, ప్రొక్రేలనర్ ఎక్స్‌వేటర్ వంటి యంత్రాలతో తవ్వకాలు చేస్తున్నారని పలువురిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయినా తవ్వకాలు ఆగడం లేదు. రాత్రి వేళలల్లో తవ్వకాలు చేయడం వల్ల నియంత్రించ లేకపోతున్నామని అధికారులు చెబుతున్నారు. రాత్రి తవ్వడం, సమీపంలో మొరం నిల్వ చేసి అక్కడి నుంచి పగలు, రాత్రి రవాణ చేసి అమ్మకాలు చేస్తూ సొమ్ము చేసుకొంటున్నారు. యధేశ్చగా రోడ్డుపై అక్రమంగా ఎలాంటి వే బిల్స్ లేకుండా టిప్పర్‌లు, ట్రాక్టర్‌లలో రవాణ చేస్తున్నా అధికారులకు కన్పించకపోవడం విడ్డూరంగా మారింది పలువురు వాపోతున్నారు. పైగా రాజుపేట 1/70 చట్టం అమలుతో అక్రమ తవ్వకాలు, మొరం రవాణను నియంత్రించడానికి సాగు నీటి శాఖ ఇంజనీరు అధికారులు, రెవెన్యూ పోలీసు అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టడానికి అవకాశాలు ఉన్నాయి. ఈ పట్టింపు కొరవడడం వల్లనే మట్టి వ్యాపారులు పెట్రేగి పోతున్నారనే అభిప్రాయం వ్యక్తమౌతుంది.ఇప్పటికైనా ఈ మూడు శాఖల అధికారులు స్పందించి చట్ట ప్రకారం చర్యలు చేపట్టి చెరువులను రక్షించాలని రైతులు కోరుతున్నారు.

పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం :

డీఈ రాంప్రసాద్, ఇరిగేషన్ డీఈ



రాజుపేట దామెర చెరువులో అక్రమ తవ్వకాలు చేస్తూ మట్టి అమ్మకాలపై తహసిల్దార్‌కు, పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాము. రాత్రి వేళలల్లో తవ్వకాలు చేయడం వల్ల నియంత్రించలేక పోతున్నాము. అక్రమంగా రవాణ చేస్తుండగా పట్టుకొనే అధికారాలు తహశీల్దార్, పోలీసులకు ఉన్నాయి. తాముచేయాల్సిన చర్యలు నామ మాత్రమే, ఆ రెండు శాఖల అధికారులు సహకరిస్తే పూర్తిగా నియంత్రించడానికి అవకాశం ఉంది.మరొక మారు అధికారుల దృష్టికి తీసుకెళ్తాం..

సఖి అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-ఆత్మకూరు



హనుమకొండ నందు సఖి వన్‌స్టాప్ సెంటర్ వారి ఆధ్వర్యంలో మండలంలోని వీవో కార్యాలయం లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేసు వర్కర్ హరిత, పారామెడికల్ సరితసఖి ముఖ్య ఉద్దేశాలు అందిస్తున్న సేవలను తెలియజేశారు. గృహహింస, లైంగిక వేధింపులు, అత్యాచారాల నుండి రక్షణ పొందడానికి సఖీ సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. సఖి సెంటర్‌లో సిబ్బంది 24 గంటలు పని చేస్తామని సమస్య ఉన్నప్పుడు 181 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని తెలిపారు. 08702452112 అనే నెంబర్ కి కాల్ చేయడం ద్వారా సహాయం బాధిత మహిళలకు సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివో, హెచ్ఎస్ సి గ్రూప్ సభ్యులు, మహిళలు పాల్గొనడం జరిగింది.

ఉపాధిహామీ పనుల్లో కూలీలను భాగస్వాములను చేయాలి

నవతెలంగాణ-దామెర



గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు సొంత గ్రామాల్లోనే ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఉపాధిహామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకుని ఎక్కువ సంఖ్యలో పాల్గొనేలా చేయాలని ఈజీఎస్ ఏపీవో శారద అన్నారు. మండలంలోని ఓగులాపూర్, తక్కలపాడు గ్రామాల్లో జరుగుచున్న చెరువుల పూడికమట్టి తీయడం, నర్సరీలను సోమవారం ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఏపీవో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా జరుగుతున్న ఉపాధిహామీ పనుల్లో వేగం పెంచి ఎక్కువ మంది కూలీలు పనుల్లో భాగస్వాములయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి హామీలో 100 రోజులు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని వివరించారు. గ్రామాల్లోని ఈజీఎస్ సిబ్బందికి ఇచ్చిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలన్నారు.

ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మిక కర్షక గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ హన్మకొండ జిల్లా కార్యదర్శి టి ఉప్పలయ్యలు పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ రాంనగర్ సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ అనుబంధ యుబిడబ్ల్యు జిల్లా కమిటీ అధ్యక్షుడు బానోతు వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం పదేళ్లుగా దేశాన్ని పరిపాలిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ఆస్తులను అంబానీ, అధానీలకు అమ్ముకుంటుందని, ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టిందన్నారు. విదేశాల్లోని నల్లధనం తీసుకువచ్చి దేశ ప్రజల ఖాతాల్లో రూ.15 లక్షల వేస్తానని చెప్పి గద్దెనెక్కిన బీజేపీ ప్రభుత్వం విదేశాల్లో దాగిన నల్ల దానం తీసుకురాక పోగా, బీజేపీయే నల్లధనం దొంగలను తయారు చేసిందని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పదేళ్ల కాలంలో కార్మికచట్టాలను రద్దుచేసి, దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12గంటలు చేయాలని కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని, ఒకరోజుకి కూలి రూ.178లు ఉండాలని ప్రధాని మోడీ నిర్ణయించి పార్లమెంట్లో బిల్లు పెట్టాడని ఇలాంటి కార్మిక వ్యతిరేకిని అధికారంలో ఉండకుండా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. అనంతరం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పుల్ల అశోకు, కుక్క ముడి రవీందర్, కూస రాజేష్, మల్లెపు లింగమూర్తి, ఆలకుంట యాకయ్య, పరకాల మండలం ప్రభాకర్, ఆత్మకూరు మండలం రవి దామెర మండలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ రాజయ్యను పార్టీలో చేర్చుకోవద్దు

నవతెలంగాణ-ధర్మసాగర్



కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసినా తాటికొండ రాజయ్యను తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ అధిష్టానాన్ని కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2013 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందిన తర్వాత ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు తెలియజేయకుండా తన ఇష్టానుసారంగా కేసీఆర్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న కాంగ్రెస్ పార్టీ ద్రోహి డాక్టర్ తాటికొండ రాజయ్య అని మండిపడ్డారు. ఈ తరుణంలో ఇటీవల తిరిగి సొంత గూటికి చేరుతానని సామాజిక మాధ్యమాల్లో, వార్త పత్రికలలో ఆయన ప్రచారించుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమావేశంలో నాయకులు చోల్లేటి కష్టారెడ్డి, రావుల వెంకట్ రెడ్డి, యామిని సురేష్, అంకం రాజకుమారి, లక్ష్మీ దుర్గయ్య, మాచర్ల రవీందర్, బొడ్డు లెనిన్, తిరుపతి, పాషా, మాచర్ల ఏలియా ప్రవీణ్, మంద ఆరోగ్యం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్‌పీ జిల్లా అధ్యక్షుడుగా ఎల్తూరి శ్రీనివాస్

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా



బీఎస్‌పీ జిల్లా అధ్యక్షులుగా పరకాల పట్టణానికి చెందిన ఎల్తూరి శ్రీనివాస్‌ను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. పరకాల పట్టణానికి చెందిన ఎల్తూరి శ్రీనివాస్ గత కొద్ది సంవత్సరాలుగా స్వేరో ఇంటర్నేషనల్ స్వేరోగా పనిచేస్తూ అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ బీఎస్‌పీలో చేరి గ్రామస్థాయి నుండి అసెంబ్లీ అధ్యక్షుడుగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో హనుమకొండ జిల్లా అధ్యక్షుడుగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీఎస్‌పీ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామన్నారు. నూతనంగా జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీనివాస్‌ను పార్టీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు అభినందించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కమలాపూర్



గత కొన్ని నెలల క్రితం తాటి చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు పడి పోయి మృతి చెందిన కమలాపూర్ కు చెందిన గీతా కార్మికుడు చీకట్ల బుచ్చయ్య కుటుంబానికి మంజూరైన రూ.25 వేల చెక్కును బీసీ కార్పొ రేషన్ అధికారి రవీందర్ రెడ్డి సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలోసంఘం అధ్యక్షులు జేరిపోతుల శ్రీనివాస్, మండల జీకేఎస్ అధ్యక్షులు మార్క అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ గ్రామపంచాయతీలో సోమవారం మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు, జీపీ వార్డు సభ్యులు, సిబ్బందికి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గటిక సుష్మామహేష్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్, మాజీ ఎంపీటీసీలు మౌనిక, సుభాషిణి, మాజీ ఎంపిటిసి యాలాద్రి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి సమస్య రాకుండా చూడాలి : కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

రానున్న వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టి ప్రతి ఇంటికి తాగునీరు అదే విధంగా గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో హనుమకొండ జిల్లాలోని గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులకు గ్రామపంచాయతీల అభివద్ధి పనులపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారంనిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారుల విధులు-బాధ్యతలు, గ్రామపంచాయతీ అభివద్ధికి ప్రణాళిక తయారు చేయడం, తాగునీటి వసతి, పారిశుధ్య నిర్వహణ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణఉపాధిహామీపథకం, హరితహారం లో మొక్కల పెంపకం, రికార్డుల నిర్వహణ, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమితులైన అధికారులు రానున్న వేసవి దష్ట్యా ఆ గ్రామాల్లోని ప్రతి ఇంటికి తాగునీరు అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ప్రత్యేకఅధికారి 2018 పంచాయతీరాజ్ యాక్ట్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కూలీలకు వందశాతం పని దినాలు కల్పించాలన్నారు.గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు గ్రామప్రత్యేక అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అందుకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బాటిళ్ల నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. నెల రోజుల వ్యవధిలో కలెక్టరేట్లో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల వాడకం తగ్గడం చాలా సంతోషించదగిన విషయమని అన్నారు. అదేవిధంగా జిల్లాను కూడా ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ రానున్నది ఎండాకాలం కనుక ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులకు సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ బాగుండే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, డిఎల్పిఓ సుదర్శన్ , అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్‌కుమార్, మిషన్ భగీరథ ఈఈ మల్లేశం, మండల ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

డబ్బులు చెల్లించాలని సబ్ కాంట్రాక్టర్ల ఆందోళన

- ఎంపీపీపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితులు



నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ పనులకు టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ వద్ద పనులు చేసిన సబ్ కాంట్రాక్టర్లకు పూర్తి బిల్లులు చెల్లించకపోవడంతో, తమకు బిల్లులు చెల్లించాలని ఎంపిడిఓ కార్యాలయం ముందు బాధితులు సోమవారం ఆందోళన చేపట్టారు. మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందినకర్రు సీతారాంరెడ్డి, చిలకల కొమరయ్య, గాదం కొమరయ్య, చిలకల రాజన్న, కొమురయ్య, మోరే శీను, ఎండి మైనోద్దీన్, తాటికంటి కుమారస్వామి, బయగాని సాంబలక్ష్మి, భద్రాచలం జిల్లా పాల్వంచకు చెందిన దేను వెంకటస్వామి బాలకష్ణ, బద్దికిషోర్, మేకల సాంబశివరావులు మెతుకు తిరుపతిరెడ్డి దక్కించుకున్న టెండర్ పనులను సబ్ కాంట్రాక్టర్లుగా పనులు చేశారు. పూర్తిస్థాయిలో బిల్లులు చెల్లించకపోవడంతో 12 మంది సబ్ కాంట్రాక్టర్లు సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన చేపటారు. మిషన్ కాకతీయ, చెక్‌డ్యాము, జంగిల్ కటింగ్, ఐటీ డీఏలో గిరిజన భవనం పనులు చేపట్టినట్లు తెలిపారు. కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం బిల్లులు చెల్లించడంతో డబ్బులు విడిపించుకుని తమ సొంతానికి వాడుకున్నట్లు తెలిపారు. 12 మంది సబ్ కాంట్రాక్టర్లకు సుమారు 85 లక్షలు రావాల్సి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు డబ్బులు రావాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డిని అడగగా రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులను అడిగితే బిల్లులు చెల్లించామని చెబుతున్నారని మండిపడ్డారు. తమకు రావాల్సిన డబ్బులు ఎంపీపీ చెల్లించే విధంగా చూడాలని అధికారులను కోరారు. అనంతరం 12 మంది బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎంపీపీ తిరుపతిరెడ్డి పై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఓరుగల్లు ముఖచిత్రంపై ప్రణయన్నది చెదరని సంతకం

- త్వరలో నా రాజకీయ నిర్ణయం వెల్లడిస్తా
- ఆత్మీయ సమ్మేళనంలో 60 డివిజన్ కార్పొరేటర్ అభినవ్‌భాస్కర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రణయన్న ఆత్మీయుల సమ్మేళనంలో ఆయనతో తమకున్న బంధాన్ని గుర్తు చేసుకుంటూ ఉద్వేగానికి గురైన ఆత్మీయులు ట్యాంక్ బండ్ పై, హనుమకొండ గడ్డపై ప్రణయన్న విగ్రహం మరియు జె.ఎన్ స్టేడియానికి ప్రణయ్ భాస్కర్ పేరు పెట్టాలని సమ్మేళనంలో పలువురు డిమాండ్ చేశారు. అందరు పుడతారు, మరణిస్తారకానీ కొందరే మరణించి జీవిస్తారు. ఆ కోవకు చెందినవారే స్వర్గీయ దాస్యం ప్రణయ్‌భాస్కర్ అని హనుమకొండ రెడ్డి కాలనీలోని శారద గార్డెన్లో జరిగిన ప్రణయన్న ఆత్మీయ సమ్మేళనంలో పలువురు వక్తలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనాడు స్వర్గీయ దాస్యం ప్రణయ్ భాస్కర్ ప్రాతినిధ్యం వహించిన హనుమకొండ నియోజకవర్గం పరిధిలోని కొండపర్తి, సోమిడి, కాజీపేట, వడ్డేపల్లి, హనుమకొండ, కుమార్‌పల్లి, పెద్దమ్మగడ్డ, పెగడపల్లి, పైడిపల్లి, హసన్ పర్తి, మునిపల్లి గ్రామాల నుండి ప్రణయన్న ఆత్మీయులు, కళాశాల స్నేహితులు హాజరయ్యారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం 60 డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ దాస్యం అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ నాకు ఊహ తెలియని వయసులో నాన్న మాకు దూరమైతే, మీ మాటల్లోనే నేనిప్పటివరకు ఆయన్ను పోల్చుకున్నాను, ఆయన వ్యక్తిత్వాన్ని ఊహించుకున్నాను కానీ ఇయ్యాల ఇంతమంది మా నాన్నతో కలిసి నడిసిన నా ఆప్తులందరినీ ఒకే వేదికపై కలుసుకోవడం నాకు ఊహించలేని సంతోషంగా ఉందన్నారు. ఇప్పటివరకు నేను కుటుంబానికి విలువనిచ్చి ఎన్నికల్లో బాబాయ్ వినయ్‌భాస్కర్ గెలుపుకు కష్టపడితే రాష్ట్రంలో ఎదురుదెబ్బ తగిలి బీఆర్ఎస్ పార్టీ ఓడిపోతే ఆ ఓటమికి నేను కారణమని ప్రచారం చేయడం ఒక విధంగా నన్ను ఎంతో కంగదీసిందన్నారు. ఈ సమయంలో నాకు తండ్రి స్థానంలో ఉన్న మీ అందరినీ కలిసి మాట్లాడితే గుండె బరువు దిగుతదని నేను మిమ్మల్ని ఇలా కలుసుకుంటున్నాను.. ఇకపై కలుసుకుంటూనే ఉంటాను. నా నిర్ణయానికి మీ మద్దతు, ఆశీస్సులు అందుతాయని ఆశిస్తున్నాను.



ఈ కార్యక్రమంలో ప్రణయన్న ఆత్మీయులు రాష్ట్ర మైనారిటీ కమిషన్ మెంబర్ దర్శన్‌సింగ్, మాజీ కార్పొరేటర్ డిన్న, విరమల్ల భిక్షపతి,రావుల సుదర్శన్, సర్పంచులు, మాజీ సర్పంచులు, ప్రణయన్న మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

కిట్స్ రీసెర్చ్ స్కాలర్ పుప్పాల తిరుపతికి డాక్టరేట్



నవతెలంగాణ-హసన్‌పర్తి

జెఎన్‌టియులో కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగంలో అ సిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కిట్స్ వరంగల్ కాలేజి రీసెర్చ్ సెంటర్ నుండీ రీసెర్చ్ స్కాలర్ పుప్పాల తిరుపతికి కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి పీహెచ్‌డీ డిగ్రీని ప్రధానం చేసినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు. సోమవారం కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోకొరెడ్డి మాట్లాడుతూ తిరుపతి పిహెచ్‌డి పరిశోధనలను "ఏ నావెల్ క్లౌడ్ సర్వీస్ మోడల్ ఫర్ ఐఓటీ సపోర్టెడ్ బిగ్ అగ్రికల్చర్ డేటా అనలిటిక్స్" పేరుతో థీసిస్ కె యు వరంగల్ పరీక్షల విభాగానికి సమర్పించినట్లు తెలిపారు. కాకతీయ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ సియస్ఈ విభాగపు ప్రొఫెసర్, హెడ్ పోలాల నిరంజన్ రెడ్డి పర్యవేక్షణలో పరిశోధనను విజయ వంతంగా కొనసాగించారన్నారు. తన పరిశోధనలో తిరుపతి ఐఓటీ పరికరాల సరైన ప్లేస్‌మెంట్‌ని ఉపయోగించి వ్యవసాయ క్షేత్రాన్ని విశ్లేషించడానికి ఆటోమేటిక్ ప్రాసెస్ కోసం ఒక వినూత్న సాంకేతిక విధానాన్ని అభివద్ధి చేశారు. అంతే కాకుండా అతను రిగ్రెషన్-ఆధారిత విశ్లేషణను ఉపయోగించి ఐఓటీ నెట్‌వర్క్‌లో సమయ సమర్థవంతమైన క్లస్టర్ హెడ్ నోడ్ ఎంపిక వ్యూహం బ్యాలెన్స్‌డ్ వర్క్‌లోడ్ పంపిణీని కనుగొన్నారు. ప్రతిపాదించారు అని సగర్వంగా తెలిపారు.

ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి.నారాయణ రెడ్డి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్‌లు మాట్లాడుతూ డేటా సైన్స్ రంగంలో మరింత అన్వయించ దగిన సమాజానికి అవసరమైన పరిశోధనలు చేసినందుకు తిరుపతిని, ప్రొఫెసర్ పి.నిరంజం రెడ్డిలకు శుభాకాక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం కోమల్ రెడ్డి, ప్రొఫెసర్ సియస్ఈ విభాగపు హెడ్, డాక్టర్ పొలాల నిరంజన్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రొఫెసర్ పి.రమేష్ రెడ్డి, వివిధ విభాగాల డీన్ లు అండ్ విభాగాధిపతులు అధ్యాపకులు, సిబ్బంది, హెడ్, ఫిజికల్ సైన్సెస్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ డి.ప్రభాకరాచారి, డాక్టర్ శ్రీనివాస్ చింతకింద, డాక్టర్ వెంకట్రాములు తిరుపతిని ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర అధికార గీతంగా ఆమోదించడం హర్షణీయం

నవతెలంగాణ-హన్మకొండ

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం'ను రాష్ట్ర అధికార గీతంగా మంత్రిమండలి ఆమోదించడం హర్షణీయమని తెలంగాణ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అందెశ్రీ రాసిన ఈ పాట జనం నోట మారు మోగిందని ప్రజలను జాగ్రత పరచిందని అన్నారు.



10 సంవత్సరాల తర్వాత కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఈ గీతాన్ని రాష్ట్రఅధికార గీతంగా నిర్ణయించడం స్వాగతిస్తున్నామన్నారు.

ఒత్తిడిలేని విద్యాభ్యాసం యోగాతో సాధ్యం

నవతెలంగాణ-వేలేరు



ఒత్తిడి లేని విద్యాభ్యాసంకు యోగా ఉపయోగ పడుతుందని యోగా గురువు విజయ్ ప్రతాప్ మహరాజ్ అన్నారు. మండలంలోని పీచర జెడ్పిహెచెస్ హెచ్ఎం నవీన్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థులకు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరగడానికి అవసరమైన-ఆసనాలు, ప్రాణాయామాలు, ముద్రలు నేర్పించారు. తెలంగాణ టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తిరునగరి నరసింహం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల స్వచ్ఛమైన హదయాల్లో -మనోవికాసాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు శైలేందర్‌సింగ్, అధ్యాపకబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారికి సన్మానం

నవతెలంగాణ-ధర్మసాగర్



మండలంలో ధర్మపురం ప్రత్యేక అధికారిగా నియమితులైన పశువైద్యాధికారి డాక్టర్ ప్రియాంకను కాంగ్రెస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొట్టం శ్రీనివాస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు భైరపాక దివాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు కుక్కల వెంకటస్వామి, గొట్టం రవయ్య, బరిగేల ప్రసాద్, బొమ్మినేని సురేందర్, రెడ్డి వెంకట్, సమ్మయ్య, ఆదం, రమేష్, కనకం ప్రవీణ్, ఎంపీటీసీ, అంగన్వాడీ, టీచర్స్ ఆశావర్కర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది శాలువాతో సన్మానించారు.

ఉనికి కోసం బీఆర్ఎస్ నాయకుల పాకులాట

టీపీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీపీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన తర్వాత కూడా బీఆర్ఎస్ నాయకులు తమ ఉనికి కోసం ముఖ్యమంత్రిని విమర్శించడం సిగ్గుచేటన్నారు. గడిచిన పదేళ్లలో తెలంగాణ రాజకీయాలలో అత్యధిక సార్లు అసభ్య పదజాల ఉపయోగించడమే తమ సాంప్రదాయంగా పరిపాలనలో కొనసాగించిన కల్వకుంట్ల కుటుంబం, బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా మాట్లాడడం వారి దివాళాకోరుతనానికి నిదర్శమన్నారు. ఇష్టానుసారం మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. త్వరలోనే గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ నాయకులు చేసిన ప్రజా సంపద దోపిడీని ఆధారాలతో సహా ప్రజల ముందు ఉంచుతామని అన్నారు.

ఐటిఐ కాలేజీని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎల్కతుర్తిలో ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పా ర్టీ నాయకులు అంబాల కార్తీక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ ఆయన మా ట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపినటు వంటి 65 ఐటిఐ ప్రభుత్వ కళాశాలలో, హుస్నాబాద్ నియోజకవర్గం మూడుజిల్లాల కలయికైనటు వంటి కూడలి మండల కేంద్రంలో ప్రభు త్వ ఐటిఐ కళాశాల ఏర్పాటుకు మం త్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ చొరవ తీసుకొని మండల కేంద్రంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటుకు కృషి చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టరేట్ ప్రాంగణంలో ఈవీఎం గోదాములను సోమవారం జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య రాజకీయ ప్రధాన పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నేపథ్యంలో ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేసినట్లు కలెక్టర్ చెప్పారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ గోదాంలో భద్రపరచిన ఈవీఎంలను కలెక్టరేట్లోని ఓటింగ్ మిషన్ గోదాముకు తరలించామని. ఇక్కడ ఎన్నికల సిబ్బంది రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, స్టేషన్‌ఘన్పూర్ ఆర్డీవో రామ్మూర్తి, టిఆర్ఎస్ నుండి రావుల రవి, కాంగ్రెస్ నుండి ఉడుత రవి, బిజెపి నుండి ఏ.వి జయభాస్కర్, సీపీఎం నుండి జోగు ప్రకాష్, బీఎస్పీ నుండి జయకుమార్, కలెక్టరేట్ పరిపాలనాధికారి పి.రవీందర్, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

- యాసారపు కరుణాకర్, తాళ్లపల్లి శివరాం గౌడ్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గత సంవత్సరం మార్చ్, ఏప్రిల్ నెలల్లో కురిసిన వడగండ్ల వర్షాలకు జిల్లాలోని నర్మెట్ట, బచ్చన్నపేట, తరిగొప్పుల, జనగామ రూరల్, కొడకండ్ల దేవరుప్పుల, పాలకుర్తి, స్టేషన్‌ఘన్పూర్, చిల్పూర్, లింగాలఘనపురం, జఫర్గడ్ మండలాల్లో సుమారు 42 వేల ఎకరాలలో పంట నష్టం జరిగి 26 వేల మంది రైతులు చేతికి వచ్చిన పంట రాలిపోయి తీవ్రంగా నష్టపోయారని జనగామ శాసనసభ స్వతంత్ర కాంటెస్టెంట్ అభ్యర్థి యాసారపు కర్ణాకర్, ఓయూ జేఏసీ నాయకులు శివరాం గౌడ్ డిమాండ్ చేశారు. ఈ విషయమై వారు సోమవారం స్థానిక బస్టాండ్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈదీక్షకు గువ్వల రవి, జేరిపోతుల కుమార్, ఇరుగు యకయ్య, నర్రా నవీన్, కొలిపాక శివరాజ్, రావుల రాజేష్ గౌడ్ సంఘిబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కర్ల ఎలేందర్ రెడ్డి,ఎర్ర నరహరి, యాసారపు వెంకటేష్, చెండేటి నర్సెళ్లయ్య సాంబరాజు జంపన్న, తాండ్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణహిత జన జాతర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పర్యావరణహిత జన జాతర జరిపేందుకు అందరూ సిద్ధం కావాలననే సందేశాన్ని అందిస్తున్న పోస్టర్‌ను సోమవారం కలెక్టరేట్‌లో జిల్లాకలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అదనపు కలెక్టర్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 7న జనగామ జిల్లా పరిషత్ నమూనా సమావేశం విద్యార్థులతో నిర్వహించి మేడారం సమ్మక్క, సారక్క జాతర గురించి చర్చించాలని చెప్పారు. 8, 9 తరగతుల విద్యార్థులను నాలుగు బృందాలుగా ఏర్పాటు చేసి (అధికారపక్షము, అధికారులు, ప్రతిపక్షం, పత్రిక విలేకరులు) ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరిగే జాతర వివరాలను విద్యార్థులకు తెలియజేయాలన్నారు. అందరూ కలిసి పరిశుభ్ర జాతరగా మార్చడానికి కట్టుబడి ఉన్నట్లు తీర్మానం చేయాలని, ప్రజలంతా సహకరించాలని, కార్యక్రమం జరిగేటప్పుడు లోకల్ మీడియాను పిలవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్, డీఈఓ రాము, ఎన్జిసి సమన్వయకర్త గౌసియా తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



అధికారంలో వచ్చి వచ్చిన అతి తక్కువ కాలంలో నాలుగు గ్యారంటీ పథకాలను అమలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి సోమవారం జిల్లాకాంగ్రెస్ కార్యాలయంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింగరావు, మాజీ పట్టణాధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్ యాదవ్, కౌన్సిలర్లు వంగాల కళ్యాణి, గాదపాక రామచంద్రం, జక్కుల అనిత వేణు మాధవ్ తదితరులు మాట్లాడుతూ డాక్టర్ అందె శ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గీతాన్ని అధికారి గీతంగా ప్రకటించి జనగామ పోరాట బిడ్డలనుకన్న ఈ ప్రాంతాన్ని మరొక్కసారి గౌరవించినందుకు ముఖ్యమంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మేడే శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, ఆలేటి సిద్ధిరాములు, బడికె కృష్ణస్వామి, లింగాల నర్సిరెడ్డి, సుంకర శ్రీనివాస్ రెడ్డి, కాముని జయ శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, మార్తాల ప్రభాకర్, రంగు రవి, పాముకుంట్ల మధు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పరిరక్షించాలని వినతి

నవతెలంగాణ-పాలకుర్తి



అన్యాక్రాంతానికి గురవుతున్న ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని బమ్మెర మాజీ సర్పంచ్ జలగం నాగభూషణం, అసైన్డ్ భూముల సంరక్షణ సమితి మండల నాయకులు ఎడవెల్లి సోము తహసిల్దార్ తీరందాస్ వెంకటేశంను కోరారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వం కేటాయించిన భూమిని సాగు చేసుకుంటున్నా అమాయక పేద ప్రజలను కొంతమంది బడా బాబులు మభ్యపెట్టి భూముల లాగేసుకున్నారని తెలిపారు.నియోజకవర్గ కేంద్రంలో భూస్వాములు తప్పుడు రికార్డులు సృష్టించి వారి పేరుపై పట్టా చేయించుకున్నారని తెలిపారు. గతంలో అప్పటి ఉమ్మడి జిల్లా జేసీ వాకిటి కరుణ సహకారంతో సుమారు 5 ఎకరాల ప్రభుత్వ భూమిని బడా బాబుల నుండి రక్షించి కస్తూర్బా గాంధీ పాఠశాలకు అప్పజెప్పడం జరిగిందని వివరించారు. ప్రారంభం నుండి అద్దె భవనంలో కొనసాగుతున్న ఎస్సీ హాస్టల్‌కు స్థలం కేటాయించాలని కోరారు. నియోజకవర్గ కేంద్రంలో 566, 620 సర్వే నెంబర్లలో డిజిటల్ సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. కొందరు నాయకుల సలహాలతో పట్టా భూమికి సంబంధించిన సర్వే నెంబర్ వేసి అసైన్డ్ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకుని అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు చేపట్టి ప్రభుత్వ భూములను కాపాడేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

మోకు దెబ్బ ముసుగులో అక్రమ వసూళ్లు

- గీత కార్మికుల ఆత్మగౌరవాన్ని బీజేపీకి తాకట్టు పెట్టిన నాయకులు
- మోకు దెబ్బ యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ కళ్యాణ్ గౌడ్

నవతెలంగాణ-పాలకుర్తి



గీతా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పనిచేయాల్సిన మోకు దెబ్బ నాయకులు అక్రమ వసూళ్లకు పాల్పడి మోకు దెబ్బ ఆశయాలను దెబ్బతీస్తున్నారని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ బొమ్మెర కళ్యాణ్ గౌడ్ విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో యువజన విభాగం జిల్లా నాయకులు గొడిపల రాజుగౌడ్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ మోకు దెబ్బ ముసుగులో లక్షలాది రూపాయల అక్రమ వసూళ్లకు పాల్పడి, మోకు దెబ్బ సంఘాన్ని బిజెపికి తాకట్టు పెట్టడంతో ఖండించిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కోఆర్డినేటర్ మొలుగూరి యాకయ్యను విమర్శించడాన్ని వారు ఖండించారు. వారు చేసిన అక్రమ వసూళ్లను లెక్కలతో సహా చూపిస్తామని స్పష్టం చేశారు.సంఘం అభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేస్తున్న నాయకులపై ఆరోపణలు చేయడం తగదని, ఇప్పటికైనా వారి పద్ధతులు మార్చుకోవాలని తెలిపారు. అలాంటి వ్యక్తులకు గీత కార్మికుల చేతుల్లో ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదన్నారు. మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శినని చెప్పుకుంటూ పాలకుర్తి మండలానికి చెందిన పోశాల వెంకన్న మొలుగూరి యాకయ్యను విమర్శిస్తూ అమరవేణి నరస గౌడ్‌కు చెంచాగా మారారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో శివరాజు, రాజేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర డైరీని, క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవన నిర్మాణంలో పనిచేస్తున్న కార్మికులకు ఉపయోగపడే విధంగా డైరీ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్, ఏసీపి కొత్త దేవేందర్ రెడ్డి, సిఐ మల్లేష్ యాదవ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జోగు ప్రకాష్, తాండ్ర ఆనందం, జిల్లా ఉపాధ్యక్షులు అన్నబోయిన రాజు, కల్లపు రాజకుమార్ రాగల్ అంజయ్య, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.



కంపుకొడుతోన్న జనగామ కలెక్టరేట్..!?

- డ్రైనేజీ లీకేజీలతో కంపు..!
- పని చేయని లిఫ్ట్..!
- చెత్త డంపుగా సెల్లార్..!

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా సచివాలయంగా పిలుచుకునే కలెక్టరేట్ కంపు కొడుతోంది. నెలల తరబడి పనిచేయని ఓ లిఫ్టు మరమ్మత్తులకు నోచుకోవడం లేదు. పని చేస్తున్న మరో లిఫ్టు పరిసరాలు చెత్త యార్డును తలపిసున్నాయి. పైప్ లైన్ లీకేజీలతో సెల్లార్ బురదమయంగా మారి దుర్గంధం వెదజల్లుతోంది. నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్నట్లుగా జిల్లా పరిపాలనను చక్కదిద్దే అధికార యంత్రాంగం సెల్లార్‌లోని రొచ్చు మీదుగానే రాకపోకలు సాగిస్తోంది. వివిధ పనుల నిమిత్తం వచ్చే సాధారణ ప్రజల సంగతి దేవుడెరుగు. కలెక్టరేట్‌లోని పారిశుద్ధ్యన్ని చూసి ముక్కుమూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కాళ్లు రెక్కలు సవ్యంగా ఉన్నవారు శివ శివ అంటూ మెట్లు ఎక్కుతున్నప్పటికీ,తమ గోసను ఆశివ్వయ్య కూడా పట్టించుకోవడం లేదని దివ్యాంగులు వాపోతున్నారు. జనగామ కలెక్టరేట్ కార్యాలయంపై **'నవతెలంగాణ'** కథనం.







దాదాపు 25 ఎకరాల్లో సువిశాలంగా జిల్లాలోని మూడు నియోజకవర్గాల ప్రజలకు అనుకూలంగా, అందుబాటులో ఉండేలా జిల్లాసచివాలయాన్ని నిర్మించారు.జనగామ బస్టాండ్ చౌరస్తాకు సూర్యాపేట రోడ్డులో కూత వేటు దూరంలో కలెక్టరేట్ కొలువుదీరిన విషయం అందరికీ తెలిసిందే. ప్రధాన ఆఫీసులన్నీ అక్కడే ఉన్నాయి. జిల్లా పరిపాలనకు సంబంధించి ఒకటి రెండు ప్రభుత్వ కార్యాలయాలు తప్ప మిగతా శాఖల ప్రధాన కార్యాలయాలన్నీ కలెక్టరేట్‌లోనే ఉన్నాయి. ప్రధానంగా పోలీస్ శాఖ, రవాణా శాఖ, రిజిస్ట్రేషన్ కార్యాలయం, నీటి పారుదల శాఖ జిల్లా ప్రధాన కార్యాలయాలు జనగామ పట్టణంలో ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్నాయి. కలెక్టర్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయం, గ్రామపంచాయతీ గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయం, షెడ్యూల్డ్ కులాల, వెనుకబడిన తరగతుల సంక్షేమ కార్యాలయాలు, జిల్లా ఖజానా కార్యాలయం, ప్రణాళిక కార్యాలయం, పౌరసరఫరాల శాఖ ఆఫీసు, పరిశ్రమల శాఖ కార్యాలయం,సహకార శాఖ ఆఫీస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ ప్రధాన కార్యాలయాలు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆఫీస్ ఇలా జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లే శాఖల ప్రధాన కార్యాలన్నీ ఇక్కడే. ఆయా కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులతో పాటు వివిధ పనుల నిమిత్తం వచ్చే జిల్లా ప్రజల సౌకర్యార్థం కలెక్టరేట్లోని సెల్లార్లో రెండు లిఫ్టులు ఉన్నాయి. వీటిలో ఒక లిఫ్టు నెలల తరబడి నిరార్థకంగా మిగిలిపోయింది. ఉద్యోగులు, ప్రజల సేవలో ఉన్న మరో లిఫ్టు అప్పుడప్పుడు మోరాయిస్తూ... మధ్యలో ఎందుకో అది నిరంతరంగా పని చేస్తూనే ఉంటుంది. పని భారం ఎక్కువై ఉన్న ఒక్క లిఫ్టు కాస్తా అకస్మాత్తుగా మొండికేస్తే పరిస్థితి శివ్వయ్యకే తెలియాలి.

పడకేసిన పారిశుద్ధ్యం...

పారిశుద్ధ్యం విషయంలో జిల్లాలోని గ్రామపంచాయతీలకు, మున్సిపాలిటీలకు, ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన కలెక్టరేట్లో పారిశుధ్యం పడకేసిందా అనిపిస్తుంది. పైప్ లైన్ల లీకేజీలు, డ్రైనేజీ చాంబర్‌లు నిండి సెల్లార్లలో పలుచోట్ల మురుగునీరు ప్రవహిస్తోంది. పనిచేస్తున్న ఒక్కలిఫ్టు ఎదురుగా పరిసరాలు చెత్త డంపు యార్డ్‌ను మరిపిస్తున్నాయి. ఇటు మురుగునీరు... అటు చెత్త చెదారం... కలగలిసి పార్కింగ్ ప్రాంతమంతా కంపు కొడుతుంది. వివిధ సమస్యల సాధన కోసం వచ్చే జిల్లా ప్రజలు అక్కడి పారిశుధ్యాన్ని చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు, రెండో అంతస్తులలో ప్రభుత్వ శాఖలు పనిచేస్తున్నాయి.

అంతంత మాత్రంగా శౌచాలయాలు

ఉద్యోగుల, ప్రజల సౌకర్యార్థము ప్రతీ అంతస్థకు రెండు చోట్ల శౌచాలయాలను నిర్మించారు. కొంతకాలం బాగానే సేవలందించినప్పటికీ ప్రస్తుతం వాటి పనితీరు కూడా అంతంత మాత్రంగానే ఉంది.ఆపరిసరాల్లో నడువాలంటేనే ముక్కు మూసుకునే పరిస్థితి ఏర్పడింది. జిల్లా సచివాలయంలో పారిశుద్ధ్యన్ని చక్కదిత్తేందుకు, సెల్లార్‌లోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

బూతు బంగ్లాగా మరుతోంది :

మోకు కనకా రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి



జిల్లా సచివాలయంగా పిలుచుకునే కలెక్టరేట్ ప్రాంగణమంతా రోజు రోజుకు క్రమంగా బూతు బంగ్లాగా మారుతోంది. పారిశుద్ధ్యన్ని పట్టించుకునే వారు లేక మురికి కూపంగా తయారైంది. లిఫ్ట్ పనిచేయక వికలాంగులు నానా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా పాలనాధికారికి అభివృద్ధి పైన, ప్రజల పైన లేదు. కలెక్టరేట్ సమస్యలపై ప్రజలతో కలిసి త్వరలో ఉద్యమిస్తామని కనకారెడ్డి తెలిపారు.

ప్రజావాణీలో దరఖాస్తులను స్వీకరించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ, వాటికి అవసరమైన పరిష్కారాలను సూచిస్తూ జిల్లా కలెక్టర్ వారి నుండి దరఖాస్తులను స్వీకరించారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్‌లతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమస్యలు తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చిల్పూర్ మండల కేంద్రానికి చెందిన మూల సంపత్ వ్యవసాయ శాఖకు సంబంధించి పంట నష్టపరిహారం కోసం దరఖాస్తు చేశారు. లింగాలగణపురం మండలం వనపర్తి గ్రామానికి చెందిన మేకల ప్రశాంత్ తన వారసత్వ భూమి రిజిస్ట్రేషన్ కోసం విజ్ఞప్తి చేశారు. కొడకండ్ల మండలం రామవరం గ్రామానికి చెందిన విజయ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కల పెంపకానికి డిఆర్డిఓకు సంబంధించి డ్రిప్ మంజూరి కోసం దరఖాస్తు ఇచ్చారు. కొడకండ్ల మండలం ముండ్రాయి గ్రామం గర్ని బావి తండాకు చెందిన సూరజ్ నాయక్ తన పట్టాదారు పాసు పుస్తకంలో భూమి పట్టా చేయుటకు వినతిపత్రం అందజేశారు.లింగాలగణపురం మండలం నవాపేట గ్రామానికి చెందిన రాధాబాయి రెవెన్యూ శాఖకు సంబంధించి చొక్కారావ్ ఎత్తిపోతల పథకం కింద రిజర్వాయర్ నిర్మాణంలో ఇల్లు ముంపుకు గురి అయినందున తగిన నష్టపరిహారం ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్నారు. ప్రజావాణిలో 65 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీవో మురళీకృష్ణ, డిఆర్డిఓ మొగులప్ప, సిపిఓ ఇస్మాయిల్, డిఈఓ రాము, డిపిఓ రంగాచారి, జిల్లా పౌరసరఫరాల, అధికారి రోజా రాణి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, కలెక్టరేట్ ఏవో రవీందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాటికొండ రాజయ్య కాంగ్రెస్‌లోకి రావద్దు







- కాంగ్రెస్ జిల్లా నాయకులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రాజకీయ స్వార్థం కోసమే పార్టీలు మార్చే తాటికొండ రాజయ్య కాంగ్రెస్‌లోకి రావొద్దని చిల్పూర్ మండల ఇంచార్జీ తీగల మహేందర్ అన్నారు. టిపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర ఆధ్వర్యంలో సోమవారం చిల్పూర్ మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్ అధ్యక్షతన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజయ్య కాంగ్రెస్‌లోకి వస్తే, తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. దళిత నాయకుడని చెప్పి దళిత బంధు, గృహలక్ష్మి, డబల్ బెడ్‌రూంల పేరిట పేదప్రజల నుంచి వసూళ్లుచేసింది వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు. చిలుపూర్ మండలం నూతనంగా ఏర్పాటు తర్వాత ఏం అభివృద్ధి జరగలేదని ధ్వజమెత్తారు. స్వార్థపూరిత నాయకుడు రాజయ్యని, కేవలం అధికారంలో ఉన్న పార్టీ వైపే మొగ్గు చూపే నాయకుడని ఆరోపించారు. ఇప్పటికైనా ఉమ్మడి జిల్లా బాధ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వేం నరేందర్ రెడ్డి, పార్టీలోకి వచ్చే రాజయ్య రాకను ప్రోత్సహించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎన్నకూస కుమార్, పుట్ట కిరణ్, పీఏసీఎస్ డైరెక్టర్ ఉష్ణ నాయక్, తవుటి సునీల్ గౌడ్, లవన్, జక్కుల రాజయ్య, పాల్గొన్నారు.

లింగాలగణపురం : రాజయ్య మాకు వద్దు కాంగ్రెస్‌లోకి రానీయమని కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం చేసి అధిష్టానానికి పంపుతున్నామని మండల కమిటీ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని గౌడ సంఘం భవనంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు శివకుమార్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దిలీప్ రెడ్డి, మండల కన్వీనర్ సదానందం మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను కాంగ్రెస్‌లోకి రానివ్వమని, అనేక పదవులుచేపట్టి డబ్బులకు అమ్ముడుపోయి బీఆర్ఎస్ చేరారని, ఎన్నో అవినీతి అక్రమాలకు పాల్పడి ఉప ముఖ్యమంత్రి పదవి మంత్రి పదవిని కోల్పోయారన్నారు. ఈ సమావేశంలో ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు రమేష్, మహిళ మండలాధ్యక్షురాలు భారతి, నాయకులు వెంకటేష్, రాజు, భీమరాజు, ఎంపీటీసీ నరసయ్యసంపత్,నాగరాజు పాల్గొన్నారు.

రఘునాథపల్లి : మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా నాయకులు మేకల నరేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌లో గెలిచిన మీరు గతంలో కేసీఆర్ దళిత ముఖ్యమంత్రి అనగానే రాజీనామా చేసి పార్టీ విచ్చిన్నం చేయటంలో కుట్రలో భాగమైనారు. ఆ తర్వాత గెలిచిన మీకు మంత్రి పదవి కట్టబెడితే ఎందుకు తొలగించారో..?అప్పుడు ఎక్కడ పోయింది మీ ఆత్మగౌరవం..? మొన్నటికి మొన్న జరిగిన ఎలక్షన్ ముందు మీకు టికెట్ రాకుండా వేరొకరికి ఇచ్చినప్పుడు ఎలక్షన్ కోడ్ వస్తుందని ఉద్దేశంతో నీకు ప్రకటించిన రాష్ట్ర రైతు సమన్వయ సమితి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మీరు అప్పుడు లేని ఆత్మగౌరవం ఇప్పుడు ఎక్కడి నుంచి వచ్చిందన్నారు. ప్రజలకు సేవ చేయాలంటే మీరు చదువుకున్న చదువుకు పూర్తి న్యాయం చేయాలంటే రాజకీయాలకు స్వస్తి పలికి శేష జీవితాన్ని ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు తోటకూరి రమేష్, గుగులోతు కొమురెల్లి ప్రధాన కార్యదర్శి కవాటి భాస్కర్, ఎంపీటీసీ బిక్షపతి నాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లూరి పృథ్విరాజ్, మండల నాయకులు కొల్లిపాక మల్లేష్ మాజీ సర్పంచ్ లోనే రవి చంద్రారెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

ఐలమ్మ స్ఫూర్తితో బీసీల వాటా సాధించాలి

- ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ నరేందర్

నవతెలంగాణ-పాలకుర్తి



పీడిత ప్రజల పక్షాన నిలబడి నిజాం నిరంకుశ పాలనపై వీరోచిత పోరాటం చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో చట్టసభల్లో బీసీల వాటా సాధించేందుకు బహుజనులందరు ఉద్యమించాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ పిలుపు నిచ్చారు. చట్టసభల్లో బీసీల వాటా కోసం తలపెట్టిన మహా పాదయాత్ర సోమవారం పాలకుర్తికి చేరుకుంది. మండల కేంద్రంలో గల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆలిండియా ఓబీసీ వైస్ చైర్మన్ వెలుగు వనితతో కలిసి నరేందర్ మాట్లాడుతూ బీసీలు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కలిగి అభివృద్ధి చెందాలంటే చట్టసభల్లో వాటాతోనే సాధ్యమవుతుందన్నారు. జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో వాటా ద్వారానే సకల సామాజిక రంగాల్లో న్యాయం జరుగుతుందని తెలిపారు. చట్టసభల్లో వాటా సాధించడం కోసం చేపట్టనున్న మహా పాదయాత్ర విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కమ్మగాని పరమేశ్వర్ గౌడ్, బహుజన కులాల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడిరాజుల సాంబయ్య, భూమా రంగయ్య, బొమ్మగాని మానస భాస్కర్, ఆల్ ఇండియా ఓబిసి వైస్ చైర్మన్ పటేల్ వనజ, హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు, నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, ఏటిగడ్డ అరుణక్క, సూరారపు రమారెడ్డి, బత్తుల రామనర్సయ్య, కొంగర నరహరి, దుబ్బకోటి ఆంజనేయులు, కె.విజయకుమార్, పర్వత సతీష్ కుమార్, డాక్టర్ పరికిపండ్ల అశోక్, కమ్మగాని వెంకటేశ్వర్లు, పొలాస సోమన్న, సంగి వెంకన్న, చిట్యాల సమ్మయ్య మోత్కుపల్లి విజయ్, బొట్టు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పీఎం విశ్వకర్మ పథకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, ప్రజలకు అవగాహన కల్పించే విధంగా పథకానికి సంబంధించిన బ్యానర్లను, బ్యాంకుల్లో పథకానికి దరఖాస్తు చేసుకునే కామన్ సర్వీస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ఆయన అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్‌తో కలిసి ఈ పథకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వడ్రంగి, కమ్మరి, కంసాలి, మోచీలు, తాళాలు మరమ్మత్తులు చేసేవారు, బీట కమ్మరి, అవుసలి, కుమ్మరి, మేదరి, ఉప్పరి, ఎరుకలి వారు, బొమ్మలు తయారు చేసేవారు, చాకలి, మంగలి, పూలల్లేవారు, దర్జీ, బేస్తవారు ఈ పథకానికి అర్హులని చెప్పారు. ఈ పథకంలో గుర్తింపు కార్డు, ధృవీకరణ పత్రం ఇస్తారని, అలాగే 15000 రూపాయల విలువైన టూల్ కిట్లు అందిస్తారని, వడ్డీ రాయితీ రుణ సదుపాయం, ఈ పథకం కుటుంబంలో ఒకరికి మాత్రమే పరిమితం అని, ప్రభుత్వ సర్వీసులో ఉన్న వ్యక్తికి గాని ఆయన కుటుంబ సభ్యులకు గానీ వర్తించదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రమేష్, డిపిఓ రంగాచారి, సిపిఓ ఇస్మాయిల్, డిఆర్డిఓ మొగులప్ప, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం వనపర్తి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బీఆర్ఎస్ కార్యకర్త నక్క యాదగిరి, నవాబుపేట గ్రామానికి చెందిన మైధం చిన్న ఐలయ్య, మండల కేంద్రానికి చెందిన వారు పడిగెం శోభ, ఈదునూరి ఉదిత్ వివిధ అనారోగ్య కారణాలతో మృతి చెందగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, నాగేందర్, కుమార్ స్వామి పాల్గొన్నారు.

ఉద్యమ కళాకారుల హర్షం

నవతెలంగాణ-లింగాలఘనపురం



తెలంగాణ రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ... జననీ జయకేతనం... గీతాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం తెలంగాణ కవులను కళాకారులను గౌరవించినట్లేనని తెలంగాణ ఉద్యమ గాయకుడు సాంస్కృతిక సారధి జనగామ జిల్లా అధ్యక్షులు గట్టగల్ల సంజీవ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం విలేకరులతో సంజీవ మాట్లాడుతూ ప్రజాకవి ప్రజా వాగ్గేయకారులు డాక్టర్ అందెశ్రీ నాడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజా అభిప్రాయాన్ని తన కలంగళం ద్వారా తెలంగాణ ప్రజలను ఏకతాటిపై తెచ్చి చైతన్యం నింపిన ఘనత అందెశ్రీకే దక్కుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రివర్గానికి కవుల కళాకారుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సారధి కళాకారులు బానోత్ గణేష్, జనగామ శంకర్, పిన్నింటి రత్నం, పన్నీరు శ్రీనివాస్, కారుపోతుల సోమయ్య, కేమిడి కనకరాజు, చందు, అనపర్తి స్వప్న, మమత, చామంతి, రంజాన్ బి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు పట్టుదలతో ముందుకు సాగాలి

- రగ్బీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గణేష్

నవతెలంగాణ-పాలకుర్తి



క్రీడాకారులు సమన్వయంతో పట్టుదలతో ముందుకు సాగినప్పుడే విజయం సాధిస్తారని రగ్బీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దొంతమల్ల గణేష్ అన్నారు. ఈ నెల 3,4 తేదీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో 14 సంవత్సరాలలోపు రాష్ట్ర స్థాయి రగ్బీ ఛాంపియన్ షిప్ పోటీలలో ప్రతిభను కనబరిచిన జనగామ జిల్లా జట్టును గణేష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి రగ్బీ ఛాంపియన్షిప్ పోటీలలో 30 బాలురజట్లు, 29 బాలికల జట్లు పాల్గొన్నాయని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో జనగామ జిల్లా బాలుర జట్టు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం దక్కించుకోవడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలని జనగామ జాతీయ స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రగ్బీ అసోసియేషన్ జనగామ జిల్లా నాయకులు కారుపోతుల అరుణ్, నోముల శ్రీకాంత్, మోలుగురి అశోక్, బాలబోయిన నరేష్, జోడు సంతోష్, జట్టు కోచ్ బాలబోయిన సందీప్, శరత్, రావుల కుమారస్వామి పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని తాటికొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010-11లో చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. బాధ్యత తీసుకున్న పూర్వ విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పూర్వ విద్యార్థుల్లో ప్రస్తుతం ఉద్యోగాల్లో, వివిధ రంగాల్లో స్థిరపడిన తీరుపట్ల ముచ్చటించారు. గుర్తుగా జ్ఞాపికలను అందజేశారు.13సంవత్సరాల తర్వాత ఓకే వేదికపై కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్ ఇంద్రసేనారెడ్డి, మహేందర్ రెడ్డి, రామచందర్ ఉదయ్‌కుమార్, లక్ష్మారెడ్డి, చారి, షకీల్, సుధాకర్, రవీందర్, వెంకటొరెడ్డి, కంబోజి రాములు, అక్కనపల్లి అంజయ్య, విద్యార్థులు సట్ల భరత్, మోహన్, రంజిత్ కుమార్,అనిల్, హారిక, శ్రావణి, కళ్యాణి, స్రవంతి గండికోట శ్రీకాంత్ పాల్గొన్నారు.

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి



మండల కేంద్రానికి చెందిన చిన్నపెల్లి కుమార్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం ప్రభుత్వ ఉపాధ్యాయుడు చిదురాల శ్రీనివాస్ సహకారంతో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యంతోపాటు నిత్యవసర సరుకులను చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ దాతల సహకారంతో పేద కుటుంబాలకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూతనిస్తూ అండగా ఉంటుందని తెలిపారు. చారిటబుల్ ట్రస్ట్‌కు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, ట్రస్ట్ ప్రతినిధులు ఒర్రె కుమారస్వామి, గుంటిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ఎద్దడి రాకుండా జాగ్రత్త పడాలి : ఎంపీపీ

నవతెలంగాణ-మరిపెడ



రానున్న ఎండాకాలంలో గ్రామాల్లో మంచినీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్త పడాలని మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో ధన్‌సింగ్‌తో కలిసి సమీక్షించారు. అధికారులకు అరుణ దిశనిర్దేశించారు. ఇటీవల సర్పంచుల పదవీకాలం పూర్తవడంతో గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు మంచి నీటిపై అవగాహనతో పని చేయాలన్నారు. మండలంలోని అయా గ్రామ పంచాయతీల్లో వేసవిలో ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా మిషన్ భగీరథ నీటిని అందించాలని, రైతులకు వినియోగించుకునే వ్యవసాయ పంప్ సెట్లకు విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పూర్ణచందర్ రెడ్డి, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

కేజీకేఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండల కేంద్రంలోని దాశాది ప్రాంగణంలో సోమవారం కేజీకేఎస్ (తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం) క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్, మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ ఆవిష్కరించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు గునిగంటి మోహన్ మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు మండల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకన్న, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్, రాజు, ఎంకన్న, కొమురెలి, నరసయ్య, శ్రీశైలం, వెంకన్న, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాలను పెంచాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

కాన్పులలో సాధారణ ప్రసవాలను పెంచేందుకు గర్భిణీలకు ప్రసవంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశం మందిరంలో జిల్లాలోని వైద్యశాఖ అధికారులతో శాఖ కార్యకలాపాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ప్రసవాలను పెంచేందుకు గర్భిణీలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో 100శాతం రిజిస్ట్రేషన్‌లో నమోదై ఉండాలని కలెక్టర్ తెలిపారు. క్రింది స్థాయి సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసి పనితీరును పెంచాలని, ఓపి పెరగాలని తద్వారా నమూనా సేకరణ పెరుగుతుందన్నారు.డాక్టర్లు అందుబాటులో ఉంటూ లక్ష్యాలు రూపొందించుకొని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. కొత్తగూడ గంగారం వంటి ఏజెన్సీ మండలాల్లో తప్పనిసరిగా పర్యటించి పీహెచ్‌సీల పనితీరును పరిశీలిస్తామన్నారు. టీబీ టెస్ట్‌లు పెంచాలని తగ్గించేందుకు కృషి చేస్తూ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. సర్వేకల్ క్యాన్సర్ నిరోధించేందుకు మహిళలతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. 24 గంటలు పనిచేసే పది సబ్ సెంటర్లు బయ్యారం, ముల్కనూరు, డోర్నకల్, కంబాలపల్లి, కోమట్ల గూడెం, కొత్తగూడ, దంతాలపల్లి, తొర్రూరు, నెల్లికుదురు, మరిపెడ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ వైద్యం పట్ల నిరుపేదల్లో నమ్మకం పెరిగేలా వైద్య సిబ్బంది అంకితభావంతో పని చేయాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య శాఖ అధికారి అంబరీష, ఉప వైద్య శాఖ అధికారులు మురళీధర్, డాక్టర్లు బిందు శ్రీ, సుధీర్ రెడ్డి, సిఎస్సి, పిహెచ్సిల డాక్టర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై భారం మోపదు

- ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్

నవతెలంగాణ-చిన్నగూడూరు



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై భారం మోపదని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సేవాలాల్ జయంతి, కేసీఆర్ పాలాభిషేకం, హరితహారం లాంటి కార్యక్రమాలే జరిగాయే తప్ప ఏమి అభివృద్ధి జరగలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రభుత్వం వస్తే దారుణంగా ఉండేదన్నారు. ప్రజలు గ్రహించి నియంత పాలనకు గోరీ కట్టారన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఆరు గ్యారంటీ పథకాలను వంద రోజుల్లో కచ్చితంగా అమలు చేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు ప్రతిష్టాత్మకంగా చర్యలు తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వంలో జీతాలు సక్రమంగా చెల్లించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మూడో తారీకులోపే ఉద్యోగస్తులకు జీతాలు పడుతున్నాయన్నారు. సంవత్సరం కాలంలోనే లక్ష ఉద్యోగాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. ఏడు వేల స్టాఫ్ నర్స్‌లకు నియామక పత్రాలు అందజేశామన్నారు. గత ప్రభుత్వంలో అన్ని శాఖలో అప్పుల భారం మోపి నిధులు దుర్వినియోగం చేసిందన్నారు. వేసవికాలంలో మంచినీటి ఎద్దడి లేకుండా అధికారులు చూడాలని కోరారు. మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇలా నిర్మాణంలో లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేశారని ఫిర్యాదులు వచ్చాయి. కాంట్రాక్టర్లు లబ్ధిదారుల నుండి తీసుకున్న డబ్బులను మంచితనంతో ఇచ్చేయాలన్నారు. లేకుంటే పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయాలని కోరారు. డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి కొరకు అధికారులందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఫ్రెండ్లీ ప్రభుత్వం అయినా పని విషయంలో సీరియస్‌గా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్యాసుందర్, ఎమ్మార్వో మహబూబ్ అలీ, కమలాకర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడండి

- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ

నవతెలంగాణ-బయ్యారం



నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల కష్టార్జితాన్ని దోచుకుంటూ కార్పొరేట్ సంస్థల బొజ్జలు నింపేందుకు పూనుకుంటున్నదని గత తొమ్మిదేళ్ల కాలంలో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చిందని దీని ఉద్దేశం కార్మికులను కట్టుబానిసలుగా మార్చి కార్పొరేట్ సంస్థలకు దాసోహం చేయటమేనని ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ అన్నారు. ఐఎఫ్‌టియు మాసా జాతీయ కమిటీ పిలుపు మేరకు మండలంలో కార్మిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మాట్లాడుతూ కార్మికులకు, పరిశ్రమల ప్రైవేటీకరణను ఆపు చేయాలని, 26 వేలు కనీస వేతనం చెల్లించాలని, లేబర్ కోడలను రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా ఐఎఫ్టియు మాసా పిలుపు మేరకు ఫిబ్రవరి 8న నిరసన కార్యక్రమాలను చేపట్టాలని పిలుపు నిచ్చారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 8న హైదరాబాదులో కేంద్ర కార్మిక శాఖ, గవర్నర్లకు ఐఎఫ్టియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య, తెలంగాణ ట్రైల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.రామ్సింగ్, ప్రధాన కార్యదర్శి ఎస్కె మదార్, ఐఎఫ్‌టియు ఏరియా అధ్యక్షులు ఏపూరి వీరభద్రం, నాయకులు లక్ష్మీనారాయణ, సూరపాక రాంబాబు, బుగ్గ రవి, ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, ఏకాంబరం, పాష తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 13వేల గ్రామపంచాయతీలలో 60 వేల మంది సిబ్బంది ప్రజలకు సేవలు అందిస్తున్నారని, వారి పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పాడేయాబీకు అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ఎండిఓ సింగారపు కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతినెల 5న జీతాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ వర్కర్ పని విధానాన్ని రద్దుచేసి పెరిగిన జనాభా కనుగుణంగా సిబ్బందిని పెంచాలన్నారు.ప్రతి కార్మికుడికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు అనుకూలమైన విధానాలు చేయకుండా శ్రమదోపిడికి గురి చేస్తున్నారన్నారు. 2016లో సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పులు నేడు ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి పై డిమాండ్లను పరిష్కరించకపోతే దశల వారీ ఆందోళన కార్యక్రమం తప్పదన్నారు. పంచాయతీ కార్మికుల తొర్రూరు మండలాధ్యక్షుడు గుండాల సోమనర్సయ్య మాట్లాడుతూ వెల్లికట్టే గ్రామంలో చనిపోయిన జీపి కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వం అందించాల్సిన పదివేల రూపాయలు వెంటనే అందించాలన్నారు. ఈనెల12న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరసనలో జీపి కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో యాకన్న, రాము, దేవేందర్, వంశీ, విష్ణు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులకు ఇంటి స్థలాలు, ఇండ్లు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-చిన్నగూడూరు



పాత్రికేయులకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సోమవారం మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌కు పాత్రికేయులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు శ్రీను, శ్రీపాల్, అనిల్ మాట్లాడుతూ మండల కేంద్రంలో పనిచేస్తున్న పాత్రికేయులందరికీ ఇంటి స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పించాలని కోరారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వార్తలు సేకరిస్తూ సమాజానికి సేవ చేస్తున్నామని అన్నారు. సమాజ సేవ కోసం నిరంతరం శ్రమిస్తూ ఎన్నో ఏళ్లుగా వివిధ పత్రికలో పనిచేస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మా కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్రికేయుల ఇంటి స్థలం డబుల్ బెడ్ రూమ్ విషయంలో సానుకూలంగా ఉన్నారని చెప్పారు. తప్పకుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. అదేవిధంగా అంగన్వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు కూడా వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు అనిల్, సతీష్, విజయ్, శేఖర్, కాశయ్య, నరేందర్, నరేష్, శ్రీను, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి వినతులు వెంటనే పరిష్కారం చేయాలి

- జిల్లా కలెక్టర్ అద్విత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రజావాణిలో ప్రజలు అందించిన ధరఖాస్తులలోని సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సవ్ టొప్పోతో కలిసి ప్రజలనుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా తుర్కారు మండలానికి చెందిన ఎండి చాందిని సుల్తానా ఆన్ లైన్ గేముల ద్వారా తన బ్యాంకు ఖాతాలోని డబ్బులు పోయాయని న్యాయం చేసి తిరిగి తనకు డబ్బులను ఇప్పించాలని కోరారు. మహబూబాబాద్ పట్టణం నందినగర్ కాలనీవాసులు తమ కాలనీలో కొన్ని సంస్థల వారు సెల్‌టవర్ నిర్మిస్తున్నారని తమ పిల్లల ఆరోగ్యాలను పరిగణలోకి తీసుకుని ఎటువంటి సెల్ టవర్ నిర్మాణం కొరకు పర్మిషన్ ఇవ్వరాదని కోరారు. అనంతారం గ్రామానికి చెందిన గుండ్ల శ్రీధర్ తనకు అకస్మాత్తుగా జరిగిన ప్రమాదంలో తన కాలు విరిగి పనులు చేసుకోనుటకు ఇబ్బందిగా ఉన్నదని సదరంలో వైకల్య ధ్రువీకరణ పత్రం అందజేసి తన కుంటుంబానికి అండగా నిలవాలని కోరారు. కేసముద్రం మండలం ప్రజలు మండలంలోని అర్పణపల్లి గ్రామ శివారులో మన్నికుంట చెరువు కబ్జా చేసి తవ్వకాలు చేస్తున్న సద్గురు స్టోన్ క్రషర్ మిల్లుపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో (135)దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారానికి ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జెడ్పి సీఈఓ రమాదేవి, సిపిఓ సుబ్బారావు, జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్
- హైస్కూల్లో సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-మరిపెడ



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం అయిన విద్యను బలోపేతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ అన్నారు. మండలంలోని వీరారం ఉన్నత పాఠశాలతో పాటు మరిపెడ పట్టణ కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మాజీ మంత్రి కోరిక పోరిక బలరాం నాయక్‌తో కలిసి రూ.13.50 లక్షలతో సైన్స్ ల్యాబ్‌కు ఎమ్మెల్యే సోమవారం శంకుస్థాపన చేశారు. ముందుగా మొదటిసారిగా మరిపెడ పట్టణ కేంద్రంలోని మోడల్ స్కూల్‌కు వస్తున్న ఎమ్మెల్యేను విద్యార్థులు పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం హై స్కూల్ హెచ్ఎం లక్ష్మి నిర్మల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చదువుతోనే పిల్లలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని, చిన్నప్పటినుంచి కష్టపడి చదువుతేనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అన్నారు. లేని క్రమంలో గత ప్రభుత్వంలో కేసీఆర్ ఇచ్చిన గొర్రెలను కాస్తూ చేపలను పట్టుకోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ స్కూల్లో అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని, ఉపాధ్యాయులు కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. హై స్కూల్‌కు విలువైన రెండు ఎకరాల స్థలాన్ని అందించిన దాత డాక్టర్ కట్యూరి నరేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. విద్య, వైద్యం బలోపేతం చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రస్తుతం వేసవి ప్రారంభం అవుతున్నందున సాగునీరు, తాగునీరు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రతీ చెరువుకు సాగు జలాలు నింపాలన్నారు. సమస్యలుంటే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని గ్రామస్తులను కోరారు.పాఠశాల ప్రాంగణానికి ఏర్పాటుచేసిన క్రీడా మైదానం బోర్డును తక్షణమే తొలగించి పాఠశాల బోర్డుపెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. మాజీ మంత్రి కోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలోని కురవి మండలంలో ఏకలవ్య స్కూల్ ఏర్పాటు తన హయాంలో జరిగిందన్నారు. త్వరలో ఉపాధ్యాయుల నియామకం ఉంటుందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ తానే పోటీ చేస్తున్నట్లు ఆదరించాలని కోరారు. అనంతరం గ్రామంలో నిర్మించిన పార్టీ గద్దెపై ఎమ్మెల్యే కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ జెండాలు ఆవిష్కరించారు. అదేవిధంగా గ్రామంలోని ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ చంద్రమణి, కాంగ్రెస్ నాయకులు ఒంటి వోటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండలాధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి, పట్టణాధ్యక్షులు తాజుద్దీన్, జిల్లా మైనార్టీ సంఘం నాయకులు ఎస్.కె అఫ్జల్, దాత కట్యూరి నరేందర్ రెడ్డి, మండల నాయకులు గుగులోతు రవి, గ్రామ నాయకులు బుర్ర యాదగిరి, జెట్టి రాములు, బొల్లం కొమరయ్య, భయ్య మల్సూర్, బుర్ర వెంకన్న, అజ్మీర సూర్య, దాసరి మునేష్, విజయ్, ఏర్పుల లింగయ్య దుస్సలింగమల్లు, చింతల యాకన్న, కేలోత్ వెంకన్న, గుగుల్ సైదులు, బానోత్ హరి సింగ్, బానోత్ రామచంద్రు, అజ్మీర రమేష్, భూక్య మంగీలాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

- 5వ విడత సామాజిక విడత ప్రజా వేదికలో ఏపీడీ
- 5 లక్షల 31 వేల రూపాయలు రికవరీకి ఆదేశాలు

నవతెలంగాణ-గార్ల



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేసి ఉపాధి కూలీలకు జీవనోపాధి కల్పిస్తూ ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా ఉపాధి హామీ పథకం ఎపిడి శాంతి కుమారి అన్నారు. స్థానిక ఎంపిడివో ప్రాంగణంలో సోమవారం వైస్ చైర్మన్ కట్టె బోయిన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఎన్ఆర్ఈజీఎస్ 15వ విడత సామాజిక తనిఖీ తుది నివేదికలో ఎపిడి శాంతి కుమారి మాట్లాడారు. మండలంలో డిసెంబర్ 1-2021 నుండి మార్చి 31-2023 వరకు 800 పని దినాలతో 6 కోట్ల 44 లక్షల,99 వేల రూపాయల పనులు చేసినట్లు నివేదిక ఇచ్చారని తెలిపారు. ఇటీవల అయా గ్రామ పంచాయితీలలో నిర్వహించిన తనిఖీల ప్రకారం 5 లక్షల 31 వేల 934 రూపాయలు రికవరీ చేయాలని తనిఖీలో బయటపడినట్లు చెప్పారు. ఇందులో గార్ల పంచాయతీలో 2 లక్షల 36 వేల రూపాయలు, చిన్న కిష్టాపురం పంచాయతీలో లక్ష 5 వేల రూపాయలు ఉన్నాయని తెలిపారు. మండలంలోని అయా గ్రామ పంచాయతీల్లో నాటిన మొక్కలకు, రికార్డులో చూపిన మొక్కలకు తేడాలు ఉండటంతో సంబంధిత సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులపై అసహనం వ్యక్తం చేశారు. తక్షణమే వారం రోజుల్లో రికార్డుల్లో చూపిన లెక్కల ప్రకారం మొక్కలను నాటాలని ఆదేశించారు. కొన్ని చోట్ల మస్టర్ క్లోజ్ అయ్యాకా పనులు చేయించడం, వంద రోజులు పని దినాలు పూర్తి అయ్యాకా పనులు చేసిన ఉపాధి కూలీలకు వారంలోగా డబ్బులు చెల్లించాలని ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్ పనులలో నిర్లక్ష్యం చేస్తే సహించేదిలేదని స్పష్టం చేశారు.ఈప్రజావేదికలో జిల్లా అధికారులు అదాము, యాకూబ్, సుశీల, రాజశేఖర్, ఎంపిడివో రవీందర్, ఎపివో సజన్ స్వరూప్, ఎంపివో రజని, పంచాయతీ కార్యదర్శులు, టిఎలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పని దినాలు 200 రోజులకు పెంచాలి

ఉపాధి హామీ పథకంలో పని దినాలు 200 రోజులకు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, కందునూరి శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎపిడి శాంతి కుమారికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022-23 సంవత్సరానికి గాను పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులకు పంటలు చేతికి రాక వ్యవసాయ పనులు దొరకని పరిస్థితి నెలకొందని తక్షణమే ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని కోరారు. రోజు వారిగా కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, వారం వారం పేస్లిప్‌లు ఇవ్వాలని, సమ్మర్ అలవెన్స్‌ల సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఐ, న్యూ డెమోక్రసీ నాయకులు జె.వెంకన్నలోకేష్, జి.సక్రు, మాన్య తదితరులు ఉన్నారు.



పోలేపల్లి సర్పంచ్ ఆదర్శప్రాయుడు

- వీడ్కోలు సమావేశంలో గ్రామస్తులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని పోలేపల్లి గ్రామ సర్పంచ్ పందుల యాకయ్య ఆదర్శప్రాయుడని గ్రామస్తులు కొనియాడారు. సోమవారం జీపీ పాలకవర్గానికి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకపోయాడని, ఈ పనులన్నీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో చేయడం అభినందనీయమని, గ్రామానికి మరింత సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ అంకుష్, పంచాయతీ కార్యదర్శి నాగార్జున పాలక వర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ సర్పంచ్ పందుల యాకయ్య ఉపసర్పంచ్ గజ్జి రాజు, వార్డు సభ్యులు పయ్యావుల రామక్క రామూర్తి, హెచ్ జానకి, శివరాత్రి రవీందర్, పులి మురళి, గ్రామ సిబ్బంది కాగు రాజు, ఎండి చోటు, గల్ల ఎల్లయ్యా, వెంకన్నలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పయ్యావుల సుధాకర్, పులి రాజ్ కుమార్, పులి శ్రీను, శీలం సోమయ్య కొండ వెంకన్న గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ కాలుష్యంపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ, ఐటిసి, మారి ఆధ్వర్యంలో వావ్ ప్రాజెక్ట్ పరిధిలో విద్యార్థులకు పర్యావరణ కాలుష్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ ఎండి రమేష్ పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని అందులో భాగంగానే విద్యార్థులకుచదువుతోపాటు, క్రీడా నైపుణ్యం, పర్యావరణం కాలుష్యం కాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే వాటిపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ముఖ్యంగా ఉపాధ్యాయులు విద్యార్థులకి పర్యావరణంపై బోధించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్, శ్రీదేవి, రాష్ట్ర కోఆర్డినేటర్ భాస్కర్ చారి, పవన్ కుమార్, ఫీల్డ్ కోఆర్డినేటర్, ప్రతినిధులు సురేష్, నాగరాజు, మహేష్, కార్తీక్, ప్రధానోపాధ్యాయులు హరిపిరాల, చీకటాయ పాలెం చర్లపాలెం, ఎండి రెహమాన్, ఉపాధ్యాయులు సత్తిరెడ్డి, రవికుమార్, మురళి, కృష్ణమూర్తి, యాక మధు, రవి, శ్రీనివాస్, శోభ, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-తొర్రూరు



పదవ తరగతి విద్యార్థుల భయందోళనలు పోగొట్టడానికి, వారిలో ఉన్న ప్రతిభను వెలికితీయడానికే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 9,10 తేదీలలో 10వ తరగతి టాలెంట్ టెస్ట్‌లను నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మధు తెలిపారు. సోమవారం తొర్రూర్ హైస్కూల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచి ప్రభుత్వ విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు ఇస్తామని, వివరాలకు 9948154021 సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అమీర్, నాయకులు వినయ్, మహేష్, ప్రవీణ్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

మేడారం జాతరకు 186 బస్సులు

- డిపో మేనేజర్ బి.విశ్వనాథ్

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు ప్రాంతం నుండి మేడారం జాతరకు వెళ్లే భక్తుల కోసం ఈ నెల 18 నుండి స్థానిక బస్టాండులో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయనున్నట్లు డిపో మేనేజర్ బి.విశ్వనాథ్ తెలిపారు. సోమవారం తన ఛాంబర్‌లో జరిగిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. తొర్రూరు డిపో పరిధిలో తొర్రూరు, వర్ధన్నపేట రెండు పాయింట్లు ఏర్పాటు చేశామని చెప్పారు. మేడారం జాతరకు 186 బస్సులు నడిపేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. వీటిలో తొర్రూరు డిపో నుండి 41 కాగా మిగిలినవి ఇతర డిపోల నుండి ఏర్పాటు చేస్తున్నామన్నారు. తొర్రూరు నుండి మేడారం వంకు పెద్దలకు 350 రూపాయలు, హాఫ్ టికెట్ 200 రూపాయలు, వర్ధన్నపేట నుండి మేడారంకు 300 రూపాయలు, హాఫ్ టికెట్ 160 రూపాయలుగా నిర్ణయించామన్నారు. వర్ధన్నపేట పాయింట్ నుండి 30 బస్సులు నడిపేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళలకు యధావిధిగా ఉచిత ప్రయాణం ఉంటుందని, మహిళలు తప్పనిసరిగా ఆధార్ కార్డు ఒరిజినల్ చూపించి ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని కోరారు. కండక్టర్ల మీద, ఆర్టీసీ సిబ్బంది మీద ప్రయాణికులు దుర్భాషలాడిన, దాడి చేసిన, అమర్యాదగా ప్రవర్తించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తొర్రూరు కేంద్రంగా మేడారం వెళ్లే భక్తులకు ఎవరైనా దాతలు బ్రేక్ ఫాస్ట్ లాంటివి ఇవ్వదలుచుకుంటే డిపోలో సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ వై.తిరుమల్, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రజితా రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ మెకానికల్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

టిఆర్ఎస్ బీమా చెక్కుల పంపిణీ

నవతెలంగాణం-మహబూబాబాద్



అనారోగ్య కారణాలతో మృతి చెందిన టిఆర్ఎస్ కార్యాకర్తలకు పార్టీ చెక్కులను మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పంపిణీ చేశారు. సోమవారం మహబూబాబాద్ పార్టీ క్యాంపు కార్యాలయంలో గడ్డిగుడెం గ్రామానికి చెంది న దరవత్ వెంకన్న, గూడూరు మండలం తీగలవేని గ్రామానికి చెందిన అల్లి పు ష్ప మాల, అలాగే కేసముద్రం మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన భూక్య పార్వతిలకు పార్టీ ప్రమాద బీమా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాకేష్ రెడ్డి, మార్నేని వెంకన్న, యాకూబ్ రెడ్డి, ఫరీద్, గద్దె రవి, గోగు ల రాజు, యాళ్ళ మురళీధర్ రెడ్డి, ఎల్ది మల్లన్న, తెల్ల శ్రీను, అశోక్, నర్సింగ్ వెం కన్న, వెంకన్న, మార్నేని రఘు, గంగాధర్, మందుల రఘు, గోపి, రాంచంద్రు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

- టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు చిక్కాల సతీష్

నవతెలంగాణ-పెద్దవంగర



టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం మండలాధ్యక్షుడు చిక్కాల సతీష్, జిల్లా కార్యదర్శి సోమారపు ఐలయ్య అన్నారు. సోమవారం మండలం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యావైజ్ఞానిక మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఫిబ్రవరి 11, 12 తేదీలలో ఖమ్మంలో జరుగు ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు, మేధావులు, అధి క సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ విద్యా వైజ్ఞా నిక మహాసభల్లో ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ సీ.కాశీం, బుర్ర రమేష్, ఏ. నరసింహారెడ్డి, చందన చక్రవర్తి, ఎన్.వేణుగోపాల్ ప్రసంగించనున్నారని తెలిపారు. మహాసభలకు ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యుగేందర్, సురేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మురళి, వెంకటేశం, కేజీబీవీ పాఠశాల ఎస్ఓ స్రవంతి, స్రవంతి, సైదమ్మ, కళ్యాణి, సరిత, శ్రీలత, సంధ్య రాణి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

బోధన సామాగ్రిని వినియోగించాలి

- మండల నోడల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవంగర



పాఠ్యాంశాల బోధనలో ప్రతీ ఉపాధ్యాయుడు బోధన సామాగ్రిని తప్పనిసరిగా వినియోగించాలని మండల నోడల్ ప్రధానోపాధ్యాయుడు బుధారపు శ్రీనివాస్ అన్నారు. పెద్దవంగర కాంప్లెక్స్ పరిధిలోని ఉప్పెరగూడెం ప్రాథమికోన్నత పాఠశాలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లోని పలు రిజిస్టర్లు, రికార్డులను, ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండీ యాకూబ్, దేవేందర్, మోతీరాం, వెంకన్న, సీఆర్పీ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి : ఎంపీడీవో

నవతెలంగాణ-పెద్దవంగర

ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామపంచాయతీని సందర్శించారు. గ్రామప్రత్యేకాధికారిగా మొదటి సారి గ్రామానికి వచ్చిన ఎంపీడీవోను గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని పేర్కొన్నారు. వేసవి దృష్టిలో ఉంచుకొని నీటి కొరత లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి, మల్లేష్, యాకయ్య, రమేష్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం | ఫిబ్రవరి 06, 2024 | www.navatelangana.com

గణపురం సొసైటీ చైర్మన్‌గా సిరిగినేని బాపూరావు



నవతెలంగాణ-గణపురం

గణపురం సొసైటీ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టగా తాత్కాలిక చైర్మన్‌గా వైస్ చైర్మన్‌గా ఉన్న సిరిగినేని బాపురావును నియమించారు. సోమవారం సొసైటీ కార్యాలయంలో చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డిపై అవిశ్వాసం పెట్టగా 11 మంది హాజరయ్యారు. వీరంతా ప్రస్తుత చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్ర రెడ్డిపై అవిశ్వాసం పెట్టగా తాత్కాలిక నూతన చైర్మన్‌గా బాపురావును ఎన్నుకున్నారు. కాగా ఈ నెల 9న అధికారికంగా చైర్మన్‌ను నియమించే అవకాశం ఉన్నట్లు డీసీఓ శైలజ తెలిపారు. 13మంది డైరెక్టర్లు ఉండగా చైర్మన్ పూర్ణచంద్రారెడ్డి మరో డైరెక్టర్ హాజరు కాలేదని, 11 మంది మాత్రమే హాజరైనట్లు ఆమె తెలిపారు.

మేడారంలో మంత్రులు, ఆర్టీసీ ఎండీ ప్రత్యేక మొక్కులు







నవతెలంగాణ - ములుగు

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను సోమవారం పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కతోపాటు రవాణా శాఖ, బీసీ వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్లు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సోమవారం ఉదయం ఆర్టీసీ పనుల పర్యవేక్షణలో భాగంగా సీతక్కతో కలిసి మేడారం చేరుకున్న పొన్నం ప్రభాకర్ కు ఆర్టీసీ ఎండీ సజ్జనర్, ఆర్టిసి ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఏర్పాట్ల పర్యవేక్షించిన అనంతరం మేడారం సమ్మక్క సారలమ్మకు మమొక్కులు చెల్లించుకున్నారు. తులాభారంలో (బెల్లం)బంగారాన్ని సమర్పించి స్వయంగా మోస్తూ గద్దెల వద్ద సమర్పించారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ అధికారులు, స్థానిక పూజారులు వారికి ఘన స్వాగతం పలికారు. మంత్రుల వెంట జిల్లా ఎస్పీ డాక్టర్ అంబరీష్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ, ఆర్టీసీ ఉన్నతాధికారులు, పలు శాఖల అధికారులు ఉన్నారు.

నూతన లక్సరీ బస్సులు ప్రారంభం

మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల ప్రాంగణంలో సోమవారం రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క 4 నూతన లక్సరీ బస్సులను ప్రారంభించారు. స్లీపర్ కం సీటర్ నూతన బస్సులను మేడారంలో జెండా జెండా ఊపి ప్రారంభించారు.



భూపాలపల్లి మున్సిపల్ ఎక్స్-అఫిషియో మెంబర్‌గా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మున్సిపల్ ఎక్స్ - అఫిషియో మెంబర్ గా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ యాక్ట్ - 2019 ప్రకారం కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు మున్సిపల్ ఎక్స్ - అఫిషియో మెంబర్ గా కొనసాగుతారు. ఈ క్రమంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కే అనిల్ కుమార్ టి పి ఓ సునీల్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం పలువురు ఎమ్మెల్యే కు పూలబొకే అందించి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, శిరూప అనిల్, పిల్లలమర్రి శారద నారాయణ, సజ్జనపు స్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చాడ రఘునాథరెడ్డి కేతరాజు సాంబమూర్తి, తోట రంజిత్ తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-గణపురం



నియోజవర్గంలో ఉన్న అన్ని గ్రామాల అభివద్ధి ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండలంలోని బుద్ధారం గ్రామంలో ఈజీఎస్ నిధులతో మూడు కోట్ల సీసీ రోడ్డు, డీఎంఎఫ్‌టి నిధులు రూ.25 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్, రూ.85లక్షలతో నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్, రూ.9లక్షల90వేలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరేష్, డి ఈ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో అరుంధతి, మండల వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ,మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి చోట మియా, ఎంపిటిసి కాలియా సాగర్, మాజీ సర్పంచులు గండ్ర ఆగమరావు, మునుకుంట్ల సంగయ్య, మాజీ ఎంపీపీ రామేశ్వరరావు, గణప సముద్రం మత్స్య శాఖ చైర్మన్ మునిగాల రమేష్, మండల నాయకులు చింత రెడ్డి సమ్మిరెడ్డి, తాళ్ల పెల్లి భాస్కరరావు, మాల భద్రయ్య, సుంకరి సుధాకర్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున్, ఒద్దులే అశోక్ రెడ్డి, ఉడుత రవీందర్, దూడపాక దుర్గయ్య, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్రకు రేషన్ డీలర్ల సన్మానం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును జిల్లా రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం రాధాకష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సన్మానించారు. రేషన్ డీలర్‌ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జిల్లాలోని రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వం దష్టికి త్వరలోనే తీసుకువెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద సురేష్, డివిజన్ అధ్యక్షులు కోనూరు జయ ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి వెంకటేశ్వర్లు, తోట పద్మ, కోశాధికారి గజ్జి సమ్మయ్య, వాళ్ల సాని, వీరన్న, శ్రీనివాస్, వంగ ధనలక్ష్మి, శోభారాణి, నాగల గాని విజయ, లక్ష్మీనారాయణ, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, ఫిబ్రవరి 7 నుంచి 15 వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని రాబోయే వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో గ్రామాల ప్రత్యేక అధికారులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసినందున తిరిగి ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శుల విధులు అభినందనీయమని, ప్రత్యేక అధికారులకు సహకరిస్తూ గ్రామీణ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి.శ్రీజ, ప్రత్యేక అధికారులు జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, డీఎంహెచ్ఓ అప్పయ్య, జెడ్పి సీఈవో ప్రసూనరాణి, ఎస్సీ డెవల ప్మెంట్ ఈడి తుల రవి, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, ఎంపిడిఓలు, ఎంపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ పనులను కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ - ములుగు

మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను నాలుగు జిల్లాల మెడికల్ కళాశాలల ప్రిన్సిపల్స్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం పరిశీలించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన మెడికల్ కళాశాలల ప్రిన్సిపల్స్‌కు జిల్లా కలెక్టర్ తన కార్యాలయంలో పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం వారితో కళాశాల అంశంపై చర్చించారు. ప్రేమ్‌నగర్ నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను పరిశీలించి ఆమె మాట్లాడారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి మెడికల్ కళాశాల తరగతులు ప్రారంభమవుతాయని అన్నారు. విద్యార్థులకు అవసరమయ్యే తరగతి గదులను వసతి గృహాల పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లాకు వచ్చిన వివిధ కళాశాల ప్రిన్సిపల్స్ బందం జిల్లా విద్యార్థుల వసతి కోసం బీసీ హాస్టల్, సామాజిక ఆరోగ్య ఆస్పత్రిని పరిశీలించింది. సిద్దిపేట జిల్లా మెడికల్ కళాశాల డీన్ విమల థామస్, వరంగల్ కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్, నర్సంపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ బాలాజీ, ములుగు సామాజిక ఆస్పత్రి వైద్యాధికారి జగదీశ్వర్ పాల్గొన్నారు.



'మా సన్ రైజర్స్' విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - ములుగు

జోనల్‌స్థాయి అబాకస్ వేదిక్ మాథ్స్ పోటీలలో మా సన్ రైజర్స్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వేదిక్ మాథ్స్ విభాగంలో పి అభిరామ్ రెండో బహుమతి విజువలైజేషన్ విభాగంలో డి శశి కుమార్ గోల్డ్ మెడల్, అబాకస్-జూనియర్ విభాగంలో పవన్ చంద్ రెండో బహుమతి పొందారు. సదరు విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ పెట్టం రాజు సోమవారం అభినందించి మాట్లాడారు. గణితంలో వేదిక్ మాథ్స్, అబాకస్ వల్ల తక్కువ సమయంలో ఎక్కువ గణన చేసే విధంగా ఉపయోగపడుతుందని అన్నారు. పిల్లల్లో ఆలోచన, అన్వేషణ నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ బలుగూరి జనార్ధన్, ఉపాధ్యాయుల బందం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి : ఆర్డీఓ

నవతెలంగాణ - ములుగు

పజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఆర్డీవో సత్యపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 24 దరఖాస్తులు రాగా, అందులో 09 రెవెన్యూ, 15 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధితశాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ రాములు, ఏఎంఓ బద్దం సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

20మంది తగ్గకుండా చూడాలి : ఎంపీడీవో

నవతెలంగాణ -మహాముత్తారం

మండల పరిధి ప్రతి గ్రామంలో గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు 20మంది కూలీలు తగ్గకుండా చూడాలని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు. సోమవారం మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 20 మందికి తగ్గకుండా కూలీలు రాకుంటే ఎంపీడీఓ, ఎంపీఓ, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంబంధిత అధికారులతో సమీక్ష జరిపి రేపటి నుంచి పనికి వచ్చేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి యం శ్రీనివాస్ రావు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి దిశగా పటిష్ట చర్యలు

- ఐటీఐ అప్‌గ్రేడేషన్ కోసం క్యాబినెట్ రూ.4 కోట్లు మంజూరు
- మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు





నవతెలంగాణ-భూపాలపల్లి/ మల్హర్‌రావు /మహాదేవపూర్

విద్యార్థుల నైపుణ్యాల అభివద్ధి చేసే దిశగా పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని, ప్రతి విద్యార్థికి కోర్సు ముగిసిన వెంటనే ఉపాధి లభించే విధంగా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం కాటారం మండల కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాలలో రూ.3కోట్లతో నిర్మించిన బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... గతంలో వైఎస్సార్ ఆధ్వర్యంలో మారుమూల ప్రాంత విద్యార్థులకు సైతం మంచి విద్య అవకాశాలు అందించాలని కాటారం మండలంలో ఐటిఐ పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేశామని అన్నారు. పదేండ్ల తరువాత మరో మారు ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసుకునే అవకాశం తనకు లభించిందని అన్నారు. ఎస్సీ బాలుర వసతి గృహంలో కొంత భాగం ప్రత్యేకంగా బాలికలకు కేటాయించాలని, త్వరలో బాలికలకు సైతం ప్రత్యేకంగా వసతి గహం నిర్మాణానికి కషి చేస్తామని అన్నారు. ఇప్పటివరకు బాలికలకు సైతం అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు సూచించారు. పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలో చదివే విద్యార్థులకు కోర్సు ముగిసిన వెంటనే ఉపాధి లభించే విధంగా వారికి నైపుణ్య శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలో పరిశ్రమలకు అవసరమైన నూతన కోర్సులు సైతం ప్రవేశపెడతామని అన్నారు. విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రస్తుత మార్కెట్‌లో మంచి ఉద్యోగం లభించాలంటే నైపుణ్యంతో పాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఆంగ్ల పరిజ్ఞానం చాలా అవసరమని అన్నారు. వీటిపై సైతం విద్యార్థులకు శిక్షణ అందించేలా పాలిటెక్నిక్ కళాశాలలో చర్యలు తీసుకోవాలని సూచించారు. కాటారం ఐటీఐ కళాశాలను అభివద్ధి చేసేందుకు క్యాబినెట్ రూ. 4కోట్లు మంజూరు చేసిందని అన్నారు. కళాశాలలోని లెక్చరర్లకు జీఓ 317 సమస్యలు ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. అనంతరం కాటారాం మండలం కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో రూ.16లక్షల ఎన్‌హెచ్ఎం నిధులతో నిర్మించిన బర్త్ వేటింగ్ రూమ్‌ను, రూ.20లక్షల సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన మెడికల్ ఆఫీసర్ క్వార్టర్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎంపీపీ సమ్మయ్య, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టాలి

- ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను విజయవంతం చేయాలి
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేష్
- జిల్లా ఉపాధ్యక్షుడు బందు సాయిలు



నవతెలంగాణ- భూపాలపల్లి

కేంద్ర బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని, దీనికి నిరసనగా ఈనెల 16న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేష్, జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు కంపేట రాజయ్య బందు సాయిలు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిస్ బ్యాంకు నుండి నల్ల డబ్బులు తెచ్చి ప్రతి జీరో అకౌంట్ లో రూ.15 లక్షలు ఇస్తామని, వ్యవసాయ రంగానికి ఎంఎస్పి రేటు కల్పించి, బీమా సౌకర్యం ఇస్తామన్న హామీ విస్మరించి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ఏటా 200 పని రోజులు కల్పించి రోజు కూలి రూ.600 ఇస్తామని చెప్పి మోసగించారని అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీ నిలబెట్టుకోలేదన్నారు. కార్మిక చట్టాలను మార్చి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేశారని, కొత్త పరిశ్రమలు, కొత్త ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నీ ప్రైవేటు వారికి ధారాధత్తం చేస్తున్నదని ఆరోపించారు. విద్యా వైద్యంను గాలికొదిలేశారని, దళితుల గిరిజనుల, ఆదివాసీల మహిళల, మైనార్టీలపై దాడులు, హత్యలు హత్యాచారాలు పెరుగుతున్నాయన్నారు. రాజ్యాంగాన్ని మార్చి మను ధర్మ శాస్త్రాన్ని తీసుకొచ్చే కుట్ర పన్నుతున్నట్టు ఆరోపించారు. ఈ నేపథ్యంలో బీజేపీ, బీఎంఎస్ తప్ప దేశంలో ఉండే కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలతోపాటు అందరు దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల నాయకులు వెలిశెట్టి రాజయ్య, పోలం రాజేందర్, గుర్రం దేవేందర్, ఆతురి శ్రీకాంత్, వంగాల లక్ష్మి, కొండపాక రజని, ఏం రాజేందర్,ఏ స్వాతి, శేఖర్,సిహెచ్ రవికుమార్, రోజా, శారద తదితరులు పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-ములుగు

దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న అన్ని ప్రజా సంఘాలు గ్రామీణ బంద్ పిలుపునిచ్చాయని, విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ములుగులోని పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం యాకయ్య అధ్యక్షతన నిర్వహించారు. తుమ్మల వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా రైతులు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సంవత్సరం పాటు సుదీర్ఘ పోరాటం చేసి 750 మంది రైతులు మరణించినట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం హామీ మేరకు పంటకు గిట్టుబాటు ధర చట్టం, స్వామి నాథన్ కమిషన్ సిఫారుసు అమలు చేస్తామని హామీనిచ్చి నెరవేర్చలేదన్నారు. ఉపాధి హామీ చట్టంకు నిధుల్లో కోత విధిస్తూ నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ఈక్రమంలోఅన్ని వర్గాల ప్రజలు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రత్నం రాజేందర్, మండల కమిటీ సభ్యులు కుర్ర రాజు, కలవల రవీందర్, రత్నం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

16న భారత్ బంద్ : సీఐటీయూ

గోవిందరావుపేట : ఫిబ్రవరి 16న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త భారత బందును జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పస్రా గ్రామం శ్రామిక భవన్ లో మండల మహాసభ సీఐటీయూ నాయకులు ముమ్మిడి ఉపేంద్ర చారి అధ్యక్షతన జరిగింది. రత్నం రాజేందర్ హాజరై మాట్లాడారు. కేంద్రం బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్,మతతత్వ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై జాతీయ కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపు మేరకు దేశ వ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సీఐటీయూ మండలం కమిటీ ఎన్నిక :

అనంతరం సీఐటీయూ గోవిందరావుపేట మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా ముమ్మడి ఉపేంద్ర చారి, మండల ప్రధాన కార్యదర్శిగా జిట్టబోయిన రమేష్, ఉపాధ్యక్షులుగా మంచోజు బ్రహ్మచారి, ఐలయ్య, రమేష్, పద్మ, సహాయ కార్యదర్శులుగా భాగ్యలక్ష్మి, సమ్మక్క,సతీష్, షేర్య, కోటిలింగం, కమిటీ సభ్యులుగా క్రిష్ణ, రాజు, సువర్ణ ఎన్నికయ్యారు.

సింగరేణి ఓసి త్రీ ఎదుట భూ నిర్వాసితుల నిరసన

నవతెలంగాణ-గణపురం



సింగరేణి ఓసీత్రీ ఎదుట సోమవారం భూ నిర్వాసితులు నిరసన తెలిపారు. ఓసీ త్రీ లో బ్లాస్టింగ్‌ల వల్ల ధుమ్ము, ధూళి మొత్తం తమ పంట పొలాలపై పడి పంటలు దెబ్బతింటున్నాయని అన్నారు. తమ పంటలు చేతికి రాక అప్పుల ఊబిలో కూరుకు పోయామన్నారు. తమ భూములను తీసుకోవాలని ధర్నా చేశామని, కలెక్టర్, ఆర్డీవో, రెవెన్యూ అధికారులకు మొరపెట్టుకున్నా లాభం లేదన్నారు. చేసేదేమీ లేక నిరసన తెలుపుతున్నట్లు తెలిపారు. ఐదేండ్లుగా పోరాటం చేస్తున్నా పట్టించుకున్న నాథుడే లేడన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంగ రవి, మాజీ ఉపసర్పంచ్ దాసరి లక్ష్మయ్య, శ్రీపల్లి బ్రహ్మచారి, మామిడి రమణకర్, దాసరి అజిత్, దాసరి విజయ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లు, నాయకులు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలంలోని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్‌గౌడ్, తక్కలపల్లి రాజు ఆధ్వర్యంలో బీఆర్ ఎస్ మాజీ సర్పంచులు, నాయకులు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మెట్టుపల్లి నుండి ఏకాంబ సుగుణ రామారావు, గణేష్ పల్లి నుండి లిప్పారపు యుగేందర్, బంగ్లాపల్లి నుండి కరాబు రజిత యువరాజు గుండ్లకర్తి నుండి గూడెపు శ్రీనివాస్, గుడిపాడు నుండి పాశం స్వరూప పర్వతాలు నర్సింగాపూర్ నుండి ఇనుగాల సతీష్, ఆరు గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు కాంగ్రెస్‌లో చేరగా ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.



పారదర్శకంగా 'ఎఫ్ఎల్‌సి' నిర్వహణ

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

పారదర్శకంగా ఈవీఎం యంత్రాల ఎఫ్ఎల్‌సి నిర్వహణ జరుగుతుందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఈనెల 5 నుండి 9వరకు పారదర్శకంగా ఈవీఎం యంత్రాలను ఎఫ్ఎల్‌సి(ఫస్ట్ లెవల్ చెకింగ్) ఈసీఐఎల్ ఇంజినీర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి అవరణలోని ఈవీఎం గోదాం కేంద్రం వద్ద ఈవీఎం మిషన్ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి-5 నుంచి 9వరకు ఈవీఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ 7గురు ఈసిఐఎల్. ఇంజినీర్ల బందం ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. జిల్లాకు వచ్చిన 871 బ్యాలెట్ యూనిట్లు, 412 కంట్రోల్ యూనిట్లు, 509 వీవీ ప్యాట్ యంత్రాల పనితీరు పరిశీలిస్తామని అన్నారు. ఈవీఎం, ఎఫ్ఎల్‌సిపై 3రోజుల క్రితం అన్ని రాజకీయ పక్షాలకు సమాచారం అందించామని తెలిపారు. నేటి నుండి ఫిబ్రవరి 09 వరకు వరకు ప్రతి రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 7:00 వరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈవీఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ నిర్వహిస్తామని అన్నారు. ఫస్ట్ లెవెల్ చెకింగ్ ముగిసిన తర్వాత 1000 ఓట్లతో మాక్ పోలింగ్ నిర్వహిస్తామని, అప్పుడు కంట్రోల్ యూనిట్ లో వచ్చిన ఓటు వివరాలు వీవీ ప్యాట్ స్లిప్పుల వివరాలు చెక్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే. వెంకటేశ్వర్లు, ఈసిఐఎల్ ఇంజినీర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఎన్నికల సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి నూతన కలెక్టర్ కార్యాలయంలోని నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 42 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమాదేవి, డీఆర్డీఓ పురుషోత్తం, డీపీఓ ఆశాలత, జెడ్పీసీఈఓ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ ములుగు - భూపాలపల్లి
మంగళవారం | ఫిబ్రవరి 06, 2024 | www.navatelangana.com

ఏడబ్ల్యూయూ సొసైటీ కాటారం మహిళ అధ్యక్షురాలిగా కొండ రాజమ్మ



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్-542 కాళేశ్వరం జోనల్ ఐదు జిల్లాల యువశక్తి అధ్యక్షుడు చింతల కుమార్‌యాదవ్,ఉపాధ్యక్షుడుగా బండి సుధాకర్ సూచన మేరకు ఏడబ్ల్యుయు కాటారం సబ్ డివిజన్ అధ్యక్షురాలుగా మండలంలోని కొయ్యూర్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి కొండ రాజమ్మను ఏకగ్రీవంగా నియామకం చేసినట్లుగా అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. తమపై నమ్మకంతో ఈ పదవిని అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్,కుమార్ యాదవ్,బండి సుదకర్ లకు రాజమ్మ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ బాధ్యతపై అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీకి మంచి పేరు తీసుకవస్తామని ఆమె తెలిపారు.

ఈ ప్రాంత అభివృద్ధికి 20 గంటలు పనిచేస్తున్న

- చిన్న కాళేశ్వరం త్వరలో పూర్తి చేస్తాం
- ఈ ప్రాంత పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నాం
- రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మహాదేవపూర్

ఈ ప్రాంత అభివృద్ధికి 20 గంటలు పనిచేస్తు న్నామని, త్వరలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి రై తులకు నీరందిస్తామని, ఇచ్చిన హామీని త్వరలో నెరవేరు స్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రానికి చేరుకున్న ఆయన ముందుగా మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవనాన్ని ప్రారం భించారు. అనంతరం వివిధ భవనాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతంలో పేదరిక నిర్మూలన దేంగా ముందుకెళ్తున్నా మని అన్నారు. సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని, ప్రస్తుతం పూర్తి స్థాయిలో అభివృద్ధి జరిగేలా కృషి చేస్తానని అన్నారు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను తప్పక అమలు చేస్తామని అన్నారు గత ప్రభుత్వాల హయాంలో ఈ ప్రాంతాన్ని అడ్డగోలుగా నిర్వీర్యం చేశారని అన్నారు. ఈ ప్రాంతంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ ల పరిస్థితి గోరమని, ప్రజాధనాన్ని వృధా చేశారని ఆరో పించారు. 10 తరాలకు అవసరమయ్యే విధంగా ఆలో చన చేసి చిన్న కాళేశ్వరం నిర్మాణానికి పూనుకున్నామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం దానిని నిర్వీర్యం చేసి జల సంపద దోచుకున్నారని అన్నారు. ఈ ప్రాంత రైతుల భూములను తీసుకొని నష్టపరిహారాన్ని సరైన రీతిలో ఇవ్వలేదన్నారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి గుండా యిజం పెంచి పోషించారని ఆరోపించారు. తమ ప్రభు త్వంలో ఈ ప్రాంత ప్రజల దరఖాస్తులను తప్పకుండా పరిగణలోకి తీసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రైతుల కోసం చిన్న చిన్న పరిశ్రమలు





ఏర్పాటు చేయడానికి ఆలోచనలు చేస్తున్నామని అన్నారు నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేసి అర్హతలను బట్టి ఉపాధి కల్పించే దిశగా అవకాశం కల్పిస్తామని అన్నారు. అనంతరం ఎంపీపీ రాణి బాయ్, ఎంపీడీవో రవీంద్రనాథ్ జెడ్పిటిసి గుడాల అరుణ, జిల్లా కలెక్టర్ వైస్ ఎంపీపీ ఎంపీటీసీలు మంత్రిని ఘనంగా సన్మానించారు. వీరితో పాటు ఐదు మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు ఆయనను సన్మానించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జిల్లా అధికారులు డివిజన్ మండల అధికారులు, ఆర్డీఓ పురుషోత్తం, జెడ్పీసీఈఓ విజయలక్ష్మి, డీపీఓ ఆశలత పాల్గొన్నారు.



విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు

- డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపు భద్రయ్య

నవతెలంగాణ-చిట్యాల

విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికావొద్దని, పరీక్షలకు సన్నద్ధం కావాలని డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ శనగరపు భద్రయ్య అన్నారు. సోమవారం మండలంలోని ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక పరీక్షలు జరుగుతున్న సందర్భంగా మండల కేంద్రంలోని కాకతీయ హై స్కూల్, జిల్లా పరిషత్ హైస్కూల్ సందర్శించి ఉపాధ్యాయులు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు కార్యాచరణ రూపొందించుకుని పరీక్షలకు సన్నద్ధం కావాలని అన్నారు. పదవ తరగతి ప్రత్యేక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అన్నారు. ఏ రోజు జరిగిన పరీక్షలు ఆ రోజు మూల్యాంకనం చేసి, ప్రత్యేక తరగతులలో వెనకబడ్డ విద్యార్థులను గుర్తించి అవగాహన కల్పించాలని అన్నారు. జయశంకర్ భూపాలపల్లిని రాష్ట్రస్థాయిలో ప్రథమ శ్రేణిలో ఉండేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంఘ నాయకులు సహకరించాలని కోరారు. కాకతీయ హై స్కూల్ కరస్పాండెంట్ రాజ్ మహ్మద్, చిట్యాల హై స్కూల్ ఉపాధ్యాయులు బుర్ర సదయ్య రామ్, నారాయణ తదితరులు ఉన్నారు.



కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని

మాకు న్యాయం చేయాలి

కేటీకే ఓసి త్రీ స్వీపింగ్ కార్మికులు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియా కేటీకే ఓసి త్రీ భూ నిర్వాసితులు స్వీపింగ్ కార్మికులుగా ఉపాధి పొందుతున్న నేపథ్యంలో సదరు కాంట్రాక్టర్ పెనాల్టీల రూపంలో తమకు అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయమై సోమవారం కార్మికులంతా తమ గోడును వెల్లబోసుకోవడానికి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలో డీజీఎం(సివిల్)ను ఆశ్రయించారు. 25మంది స్వీపింగ్ కార్మికులు ఉండగా రోజుకు 20 మస్టర్లే ఉంటాయని, అబ్సెంట్ అయినా కార్మికుల స్థానంలో మిగతా ఐదుగురు అడ్జస్ట్ అవుతారని, ఇంకా పక్షంలో రిలీవర్లను తీసుకొని మాకు పెనాల్టీలు వేయకుండా 20 మస్టర్లు నిండేలా చొరవ తీసుకోవాలని డీజీఎంకు మొరపెట్టుకున్నారు. దానికి సానుకూలంగా డీజీఎం రవికుమార్ స్పందించి వారికి తగు న్యాయం చేస్తానని, కాంట్రాక్టర్‌తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. డీజీఎం ను కలిసిన వారిలో నరేష్, సంతోష్, సారయ్య, మల్లయ్య అమత, లక్ష్మీ అనిత, రాధ, రమ, సునీత తదితరులున్నారు.

మహాదేవపూర్‌లో ఎంపీడీవో కార్యాలయ భవనం ప్రారంభం

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటించారు. మండల కేంద్రంలో రూ.1కోటి20 లక్షలతో నిర్మించిన ఎంపీడీఓ భవనాన్ని, రూ.20 లక్షల నిధులతో నిర్మించిన దసలి పట్టు చేనేత గదుల షెడ్‌లను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, స్థానిక ప్రజా ప్రతి నిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. గ్రామంలో రూ.16 లక్షలతో నిర్మించే అంగన్వాడీ భవనాన్ని, రూ.23 లక్షలతో నిర్మించే కేజీబీవి కాంపౌండ్‌వాల్, రూ.24 లక్షలతో నిర్మించే సిడిపిఓ మీటింగ్ హాల్‌కు, సీసీరోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట నెరవేరుస్తూ గ్యారెంటీ పథకాలను తప్పనిసరిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ , రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల





పెంపు వంటి కార్యక్రమాలను అమలు చేసిందని అన్నారు.

నిన్న నిర్వహించిన రాష్ట్ర క్యాబినెట్లో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా వంటి గ్యా రెంటీ పథకాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. త్వరలోనే ఆ పథకాలను ప్రజలకు అంద జేస్తామని, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు నిర్ణీత కాలంలో పూర్తిచేసి ప్రజలకు నీటినీ సరఫరా చేస్తామని అన్నారు. అనంతరం తస్సర్ కాలనీలోనీ శ్రీగర్భ గౌరీ దేవాలయంలో గౌరీ దేవిని దర్శించుకొని పూజలు చేశారు. పీఏసీఎస్ భవనంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జెడ్పీ సీఈఓ, డిపిఓ, జెడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీపీ రాణి బాయ్, ఎంపీడీవో తాసిల్దార్ ఎంపీటీసీ లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు , జిల్లా అధికారుల, ఇతర అధికారులు తదితరుల పాల్గొన్నారు.



ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు 6వేల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నామని, 31లక్షల మంది సందర్శకులు తరలివస్తారని అంచనా వేసినట్టు మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క తెలిపారు. సోమవారం టీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. అంతకు ముందు సమ్మక్క సారలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నిలువెత్తు బంగారాన్ని(బెల్లం) సమర్పించుకున్నారు.

నవతెలంగాణ - ములుగు



గట్టమ్మను దర్శించుకున్న వరంగల్ సీపీ

నవతెలంగాణ - ములుగు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం కుటుంబ సభ్యులతో కల్సి గట్టమ్మ దేవతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రంజిత్ వరంగల్ పోలీస్ కమిషనర్ పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

జంతువుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- జిల్లా పశు వైద్య సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి

నవతెలంగాణ-చిట్యాల

జంతువుల సంరక్షణ వాటిసంక్షేమం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా పశు వైద్య సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి అన్నారు. జంతు సంరక్షణ పక్షోత్స వాల కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠ శాలలో మండల కేంద్ర పశు వైద్య అధికారి ఏడి వెంకన్న ఆధ్వర్యంలో విద్యార్థులంఎ పెంపుడు శునకాల కు యాంటీ రేబిస్ ఉచిత టీకాలు కార్యక్ర మ ర్యాలీ నిర్వహించారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి పాల్గొని మాట్లాడుతూ పరిసర ప్రాంతాల్లో తిరిగే కుక్కలు, పిల్లులు, ఆవులు తదితర జంతువుల పట్ల కరుణతో వ్యవహరించాలని అన్నారు. వాటికి ఆహారం మంచినీరు అందించాలని కోరారు. వాటికి యాంటీ రేబిస్ టీకాలు వేయించాలని గుర్తు చేశారు. పక్షులు గూళ్ళు ఏర్పరచుకొని నివసించే ఆవాసాల కేంద్రాలైన వక్షాలను తొలగించరాదని తెలిపారు. అవి నివసించే ప్రాంతంలో గాలిపటాలు ఎగురవేయరాదని తెలిపారు. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని అన్నారు. వీధి కుక్కలను హింసించుట, చంపుట వేరే ప్రాంతాలకు తరలించుట చట్టరీత్యా నేరమని అన్నారు. వాటిని సంరక్షించే సహాయం చేసే స్వచ్ఛంద సంస్థలకు ప్రతి



ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జంతు సంరక్షణపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఇందులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు ఉపాధ్యాయులు ఎస్ఓ సుమలత, ఉమా, వైద్య సిబ్బంది నెహ్రూ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



అగ్గి తెగులు నివారణకు చర్యలు : ఏవో

నవతెలంగాణ -మహాముత్తారం

వరి పైరులో అగ్గి తెగులు నివారణకు తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ అధికారి సతీష్ అన్నారు. సోమవారం మహాముత్తారం మండలంలోని పెగడపల్లి, ప్రేమ్‌నగర్ గ్రామాల్లో రైతులు వేసిన వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడారు. తెగులు నివారణకు ట్రై సైక్లోజన్ ఫ్లేస్ మండోజిల్ 25 గ్రామలు లీటర్ లేదా ట్రై సైక్లోజల్ 75శాతం 0-6గ్రాములు లీటర్ లేదా ఐసో ప్రోతయేలిన్ 30శాతం 2మిల్లిలీటర్‌ను లీటర్ వాటర్‌తో కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. పొట్ట దశలో ఎకరానికి 25 కేజీల ఫొటోస్ ఎరువు వేయాలని రైతులకు సూచించారు.



ఎమ్మెల్యేను కలిసిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును జిల్లా స్థానిక ఉపాధ్యాయ మిత్ర బందం ఎమ్మెల్యే స్వగహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాం అందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా 317 జి ఓ కు సంబంధించిన సమస్యలు పెండింగ్ డి ఏ లు ఉపాధ్యాయుల సమస్యలను తీర్చవలసిందిగా కోరారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల మీద ప్రత్యేక దష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. సధాకర్, పి.భగవాన్ రెడ్డి,ఓ.రవీందర్,రమాదేవి, కామిడి సతీష్ రెడ్డి,మధుకర్ రెడ్డి,తిరుపతి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబుకు ఎస్ఎఫ్ఐ వినతి
- జిల్లావ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి
- జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు

నవతెలంగాణ-మహాదేవపూర్



విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జయశంకర్-భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు డిమాండ్ చేశారు. సోమవారం మండల పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈనెల 8న ప్రవేశపెట్టే బడ్జెట్‌లోనే అధిక నిధులు కేటాయించాలని కోరారు. జిల్లా కేంద్రంలో ఉన్న కళాశాలలకు సంబంధించి ఎస్ఎంఎస్ హాస్టల్స్‌కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. నూతనంగా ఏర్పాటైన మండలాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేసి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని అన్నారు. జిల్లాలో అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకులాలు, కేజీబీవీలకు సంబంధించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్, మెస్, కాస్మోటిక్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఎస్ఎఫ్ఐ మండల, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.



బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన మంతెన దుర్గమ్మ ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా తెలంగాణ ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు ఎడ్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగిడి సమ్మయ్య, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్ బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి చేయుతనిచ్చారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ ఉపాధ్యక్షుడు లక్ష్మీ రాజం, అజ్మీర శివ,లావుడియా ప్రశాంత్, లావుడియా రవీందర్, అక్కినవేన మొంతయ్య,తోకరి శంకర్, పంతకానీ బాపు, మంతెన సంపత్, గుర్రం సారయ్య, మంతని రాజకుమార్, తదితరలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
మంగళవారం | ఫిబ్రవరి 06, 2024 | www.navatelangana.com



మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- కాంగ్రెస్ మండల ఇంచార్జి విజయ్ పాల్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ మండల ఇన్చార్జి విజయ్ పాల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, సోమరాజ శేఖర్ అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లోని మహిళలకు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు నియోజకవర్గంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, మహిళా నాయకురాలు బెడద మంజుల, మెరుగు మల్లేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, తొర్రూరు మాజీ పీఏసీఎస్ చైర్మన్ నకరెకంటి కొమురయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-రఘునాథపల్లి

మండలంలోని అశ్వరావుపల్లిలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తురుగొండ స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సీ సెల్ నూతన గ్రామ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. నూతన గ్రామాధ్యక్షులు పొన్నగంటి వెంకటస్వామి, ఉపాధ్యక్షులు తూర్గొండ అనిల్,ప్రధాన కార్యదర్శి కడారి రవీందర్, కోశాధికారి పొన్నగంటి రామచంద్రం, సలహా సంఘ సభ్యులు చాగంటి స్వామి, కొయ్యడ వెంకటయ్య, కడారి రాజశేఖర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల ఇంచార్జ్ జీడికంటి రాజ్ కుమార్, పిఎసిఎ డైరెక్టర్ మేడిపల్లి వెంకటేశ్వర్లు, జిల్లానాయకులు కర్నే అశోక్, గౌరవాధ్యక్షులు తూముకుంట్ల మల్లారెడ్డి, నిమ్మ పెద్ద కృష్ణారెడ్డి, జూలూరి వేణు, యూత్ అధ్యక్షులు కుర్ర కుమారస్వామి, గద్దె రాజు, పొన్నగంటి రాజు, కొలిపాక ప్రభాకర్, స్వామి పాల్గొన్నారు.

ధర్మ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దామర ఉపేందర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ధర్మ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జిల్లాలోని కొడకండ్ల మండలంలోని ఏడునూతుల గ్రామంలో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న దామెర ఉపేందర్‌ను ఎన్నుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజాస్వామ్య అగ్రకుల టీచర్ల సమస్యల పరిష్కారం కోసం, తెలంగాణ విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పుల కొరకు ముందుండి పోరాడేందుకు ఏర్పడ్డ ధర్మ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీని హైదరాబాదులో ఎన్నుకున్నారు. 1989 డీఎస్సీలో నియామకమైన ఉపేందర్ ముందు నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ టీచర్ల సమస్యలపై నిరంతరంగా పోరాడుతూనే ఉన్నారు. తన ఎన్నికకు సహకరించిన ధర్మ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు లింగం యాదవ్, కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ



నవతెలంగాణ-పాలకుర్తి

అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ కోరారు. సోమవారం మండల కేంద్ర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలోమండలాధ్యక్షుడు గిరగానే కుమారస్వామి గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు గాదపాక భాస్కర్, యూత్ నాయకులు కమ్మగాని శ్రావణ్ కుమార్, యాకుబ్ రెడ్డి, గడ్డం బాబు, దస్రు, మహంకాళి రాజు, మహేందర్, పిట్టల ప్రశాంత్, దేశబోయిన ప్రశాంత్, చిట్యాల పర్శరాములు, జీడీ నిరంజన్, పిట్టల శ్యామ్, మోకాటి వెంకటేష్, నీరటి రాము తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మల్లారెడ్డి

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని బండ్లగూడం గ్రామానికీ చెందిన కడారి యాదగిరి అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా వారి మృత దేహానికి పూల మాల వేసి జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు కొల్లురి శివకుమార్, చీటూరు గ్రామ శాఖ అధ్యక్షుడు నకీర్త మల్లయ్య, కొత్తపల్లి గ్రామాధ్యక్షుడు జనగామ ఉపేందర్, చీటూరు గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ బర్ల గణేష్, గ్రామ మాజీ వార్డ్ మెంబర్ భూపాల్ రెడ్డి, పడిదే రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భవ్య, వైష్ణవి మృతికి కారణమైన నిందితులను శిక్షించాలి

నవతెలంగాణ-జనగామ

భువనగిరి యాదాద్రి జిల్లా కేంద్రంలో ఎస్సీ వసతి గృహంలో ఆత్మహత్య చేసుకున్న భవ్య, వైష్ణవిల మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని సామాజిక కార్యకర్త వంగ భీమరాజు డిమాండ్ చేశారు. పేద దళిత బడుగు బలహీన వర్గాలు చదువుకునే వసతి గృహాల్లో రక్షణ లేకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలోఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ హాస్టల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పలు వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థినుల ఆత్మహత్యకు కారణమైన వారిపై వెంటనే చర్య తీసుకోవాలని, ఇలాంటి సంఘటన మరోసారి పునరావృతం కాకుండా వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.



ప్రత్యేక అధికారుల సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి

- గ్రామ స్థాయిలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, పన్నుల వసూళ్లకు ప్రత్యేక చర్యలు
- జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సర్పంచులకు ఉన్న అన్ని అధికారాలు, బాధ్యతలు ప్రత్యేక గ్రామ పంచాయతీ అధికారులకు ఉంటాయని, జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్‌లతో కలిసి గ్రామ పంచాయతీ అధికారులకు సోమవారం ఓరిఎంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకొత్తగా వచ్చిన గ్రామ పంచాయితీ రాజ్ యాక్ట్‌లోని ప్రతి అంశాన్ని అధికారులు తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ మేరకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఇందులో భాగంగా గ్రామాల్లో ప్రతిరోజూ పారిశుద్ధ్యం క్రమం తప్పకుండా నిర్వహించాలని, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలను పరిశుభ్రంగా ఉంచాలని, రోడ్లపై చెత్తను తొలగించాలన్నారు. ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్త విడివిడిగా సేకరించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు అందించి, ఎన్ని ఇళ్లకు ఎన్ని లీటర్ల నీరు అందించేది రిజిస్టర్ చేయాలన్నారు. ఎంపీఓ, ఎంపీడీఓలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో అనారోగ్యం బారిన పడకుండా తాగునీరు అందించే ట్యాంక్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, వీధి దీపాల మరమ్మతులు చేపట్టాలన్నారు. బోరు బావులు, మురికి కాలువల్లో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని, పాడుబడ్డ బంగ్లాలను తొలగించాలని సూచించారు. ఇళ్ల, నల్లా పన్నులను క్రమం తప్పకుండా సమయానికి వసూలు చేయాలనని కోరారు. అవగాహన కార్యక్రమాలతో ప్రజల్లో అవగాహన కల్పించి, గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలన్నారు. బడ్జెట్‌లో 10శాతం పచ్చదనానికి కేటాయించాలన్నారు. ఆదాయ వనరులను పెంచుకోవాలన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి మరుగుదొడ్లను నిర్మించాలని,సెప్టిక్ ట్యాంక్‌లు 2 గుంతల లోతు ఉండాలన్నారు.గ్రామంలో ఉన్న ప్రతి ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్, కార్యాలయం, పాఠశాలలు, కళాశాలలకు కమ్యూనిటీ ట్యాంక్‌లను నిర్మించాలన్నారు. ఈ నెల 7 నుంచి 14 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా 7న గ్రామ సభ నిర్వహించాలన్నారు. 15న గ్రామ సభ నిర్వహించి గ్రామంలో ఉన్న ఏదైనా సమస్య పై అవగాహన, చర్చ జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీవో రంగాచారి,ఆర్డీఓలు మురళీ కృష్ణ, రామ్మూర్తి, డీఆర్డీవో మొగులప్పా, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని వినతి



నవతెలంగాణ-పాలకుర్తి

బెల్టు షాపుల నిర్వాహకులపై చెరువులు చర్యలు తీసుకొని, బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధించాలని మండలంలోని పెద్ద తండా బి గ్రామపంచాయతీ తండావాసులు నడుం బిగించారు. లాకావత్ వెంకట్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామపంచాయతీ కార్యదర్శికి బెల్ట్ షాపులను నిషేధించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ గ్రామ పరిధిలో నిర్వహిస్తున్న బెల్ట్ షాపుల వలన ఎన్నో కుటుంబాల జీవితాలు దీనస్థితిలో ఉన్నాయని తెలిపారు. ప్రజలు మద్యానికి బానిసకారు తండాలో మద్యపాన నిషేధానికి నడుబిగించామని తెలిపారు. తండాలో బెల్ట్ షాపులను నిర్వహించరాదని, ప్రజలందరి భాగస్వామ్యంతో కట్టడి చేస్తామని తెలిపారు. బెల్ట్ షాపులను కట్టడి చేసేందుకు ఎక్సైజ్ శాఖ దృష్టి పెట్టాలని కోరారు.

ఉచిత విద్యుత్ పొందాలంటే వివరాలు తెలియజేయండి

నవతెలంగాణ-బచ్చన్నపేట

విద్యుత్ వినియోదారులు ఉచిత ఇంటి (200 యూనిట్లు)విద్యుత్ పొందుటకు మీ ఇంటి వద్దకు వచ్చి మీటర్‌బిల్లు ఇచ్చే వారికి మీ యొక్క రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, నెంబరు తెలియజేయాలని ఏఈ బచ్చన్నపేటరాజ్ కుమార్, ఏఈ పడమటి కేశవాపూర్ నర్సింహ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్లు ఉచితంగా పొందుటకుగాను విద్యుత్ వినియోగదారులు రేపటి నుండి మీ ఇంటి వద్దకు వచ్చు మీటర్ రీడరు (బిల్లు కొట్టేవారికి) మీ యొక్క రేషన్ కార్డు (బియ్యం కార్డు) ఆధార్ కార్డులను చూపించి మీ యొక్క సర్వీస్ నెంబర్‌కు అనుసంధానం చేయుటకు సహకరించి ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధి పొందాలని విజ్ఞప్తి చేశారు.

హాస్టల్ విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-నర్సంపేట



భువనగిరి ఎస్సీ హాస్టల్‌లో మరణించిన విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ అమరవీరుల స్తూపం ఎదుట ఏబీఎస్ఎఫ్, పీడీఎస్‌యు, ఎంఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షులు అల్వాల నరేష్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిద్దు మాట్లాడుతూ హాస్టల్‌లో ఇద్దరు పదవ తరగతి విద్యార్థినీలు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన విచారకరమన్నారు. ప్రభుత్వం ఈ ఇద్దరి మరణాల పట్ల విచారణ చేపట్టి ఇందుకు కారణమైన వారిపై, నిర్లక్ష్యం చేసిన వార్డెన్‌పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థినీ కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, రమేష్, ప్రశాంత్, వినయ్, రాకేష్, ప్రమోద్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడి కృష్ణ కుమార్తె కోడి భవ్య భువనగిరి బాలికల హాస్టల్లో పదవ తరగతి చదువుతూ ఆత్మహత్యకు పాల్పడగా సోమవారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్ల జగన్ మోహన్ రెడ్డి, నాయకులు వేములపల్లి వెంకటప్రసాద్ రావు, ఎస్.కె.ముస్తఫా, ఎస్‌కె.లాల్‌పాషా, పులి వెంకన్న చెడిపాక ఉపేందర్, ఖాదర్ పాషా, లింగిడి వెంకటేశ్వర్లు, రజినీకాంత్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి







నవతెలంగాణ-మట్టెవాడ

పాలకులు దేశవ్యాప్తంగా కార్మికులతో పాటు ఆశ వర్కర్ల శ్రమను దోపిడీ చేస్తున్నారని సిఐటియు రాష్ట్ర నాయకులు కాసు మాధవి, సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి అన్నారు. ఖిలావరంగల్ తూర్పు కోటలో ఆశా వర్కర్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా పాల్గొని వారు మాట్లాడుతూ ఆశా వర్కర్స్ చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారు గత రెండు నెలల నుండి వేతనాలు రాక ఇబ్బందులు గురి అవుతున్నారు ఆశా వర్కర్స్ కు టార్గెట్ పెడుతూ పనిచేయాలని అధికారులు ఇబ్బందులు పెడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడుతుందనీ, పెరిగినకు ధరలకు అనుగుణంగా వీరికి పిక్స్ వేతనం 18000 రూపాయలు ఇవ్వాలని, వీరందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. వారు టార్గెట్లతో నిమిత్తం లేకుండా పనిచేయించుకోవాలని పని భద్రతకల్పించాలని కంటి వెలుగులో కార్యక్రమంలో అదనంగా డబ్బులు చెల్లించాలని, డిఎంహెచ్ ఓపిహెచ్సి, మెడికల్ అధికారులకు వినతి పత్రాలు అనేకసార్లు ఇచ్చాం అయినా ఫలితం లేదు అధికారులు పట్టించుకోలేదనీ, కనీస వేతన ఈఎస్ఐపిఎఫ్ బోనస్ సౌకర్యం కల్పించాలని పలు డిమాండ్లతో బీజేపీ కార్మిక ప్రజా వ్యతిరేకంగా విధానాలకు నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న కార్మిక సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఆశా వర్కర్స్ కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉష ,సుజాత, సజన, కవిత, రమాదేవి ,ఉమా, కళ్యాణి ,వందన, శివ తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : బీజేపీ ప్రభుత్వ అనుసరిస్తున్న కార్పొరేట్, మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 16న చేపట్టనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ కోరారు. సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన పదేండ్లలో రైతులు, కార్మికులు, సామాన్య ప్రజానీకం తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని అన్నారు. ఉపాధి, ఉద్యోగాలను కల్పించకపోవడం వల్ల దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిందన్నారు. నిరద్యోగ శాతం 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రామికుల నిజ వేతనాలు 20 శాతానికి తగ్గిపోయిందన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్‌లకు దారదత్తం చేస్తుందన్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ చేపడుతున్న సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లన్న, నాయకులు సాంబన్న, రాజు, రవి, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ : ఈనెల 16న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుల్ల రమేష్ అన్నారు. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మిక సంఘం (ఐఎన్‌టీయూసి అనుబంధం), గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మిక సంఘంరాష్ట్ర సంఘం పిలుపు మేరకు గోడ పత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8న వరంగల్ డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో జరుగు జిల్లా సదస్సును జయప్రదం చేయాలని అన్నారు. బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను రూపు మాపాలని, మోడీ ప్రభుత్వం వైఫల్యాలపై ఛార్జ్ షీట్ ప్రకటిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జల లింగమూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం రవి, ఏకు సుధాకర్, సత్యం, డీ.రమేష్ , మైదం ఆరోగ్యం, కుమ్మరి గౌతమ్, మేకల దేవేందర్ , మార్త సమ్మయ్య, సాంబరాజు శేఖర్, ధనలక్ష్మి , కవటం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జీడబ్ల్యుఎంసీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నేడు ఉదయం 11 గంటలకు స్థానిక వెంకటేశ్వర గార్డెన్స్‌లో కుక్కల దాడుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని బల్దియా ముఖ్య ఆరోగ్యా ధికారి డాక్టర్ రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్, కమిషనర్, పశుసంవర్ధక శాఖ అధికారులు, నిపుణులు పాల్గొని కుక్కల దాడిబారినుండి ముందస్తు జాగ్రత్తగా తీసుకోవలసిన చర్యలపై వివరిస్తారన్నారు. కార్పొరేటర్లు, మెప్మా సిబ్బంది, ఎన్‌జీఓలు, శానిటేషన్ సిబ్బంది, కుక్కలబ్రీడర్లతో పాటు నగరవాసులు హాజరుకావాలని కోరారు.

చిన్నారికి అండగా అంబేద్కర్ సంఘం



నవతెలంగాణ-రాయపర్తి

మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన దంపతులు ఐత యాకయ్య, కొమరమ్మ అనారోగ్య సమస్యలతో మతి చెందగా వారి కుమార్తె రేణుక అనాథగా మారింది. దాంతో అంబేద్కర్ సంఘం సభ్యులు రేణుకకు కొండంత అండగా నిలిచారు. దాతల సహకారంతో రూ.70 వేల ఆర్థిక విరాళాన్ని సేకరించారు. రేణుక పేరుపై బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేశారు. సోమవారం పెద్దల సమక్షంలో చిన్నారికి ఫిక్స్ డిపాజిట్ బాండ్ పేపరును అందజేశారు. ఆర్థిక సహాయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అంబేద్కర్ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పీఎస్సీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి చిన్నారి రేణుకకు రూ.5 వేల ఆర్థిక సహాయం చేశారు. రానున్న రోజుల్లో సైతం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసి ఐత రాంచందర్, దళితరత్న అవార్డు గ్రహీతలు ఐతయాకయ్య, ఐత మల్లేష్, ఐత సంపత్, గడ్డం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ గ్రామైక్య సంఘాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

- ఉత్తమ అవార్డు గ్రహీత మంజులకు ఘన సన్మానం.
- డీఆర్‌డీఏ బ్యాంకు లింకేజీ జిల్లా అధికారి మర్రి దాస్



నవతెలంగాణ-వర్ధన్నపేట

జిల్లాలోని గ్రామైక్య సంఘాల ప్రతినిధులు అందరూ పంతిని శ్రీ రామ్, సాయిరాం వివోలను ఆదర్శంగా తీసుకొని మీ గ్రామైక్య సంఘాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుటకు కృషి చేయాలని డిఆర్డిఏ-సెర్ప్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (బ్యాంకు లింకేజీ విభాగం) డీపీఎం మర్రి దాస్ సూచించారు సోమవారం ఐనవోలు మండలంలోని శ్రీ మల్లికార్జున మండల సమైక్య కార్యాలయంలో వివో ప్రతినిధులకు నిర్వహించిన నెలసరి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా మండలంలోని పంతిని శ్రీరామ్ వివో సహాయకురాలు ఉత్తమఅవార్డు గ్రహీత కోదాటి మంజులను జిల్లా అధికారులు, మండల సమైక్య ప్రతినిధులు. ఈసీ సభ్యులు కార్యాలయ సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా డిపిఎం దాస్ మాట్లాడుతూ వివోఏ మంజుల పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పేదలకు నిత్యం అందుబాటులో ఉండి వారిని ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి పర్చి శ్రీరామ్ గ్రామైక్య సంఘాన్ని జిల్లాలో అన్ని విభాగాల్లోనూ ప్రథమ స్థానంలో నిలుపుటకు కృషిచేశారని ఆమె సేవలను కొనియాడారు. మంజుల సేవలను గుర్తించిన జిల్లా అధికారులు 75వ రిపబ్లిక్ డే వేడుకల్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా ఉత్తమ వివోఏ గా ప్రశంస పత్రాన్ని అందజేశారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ప్రతి ఒక్కరు గ్రామైక్య సంఘాలను మరింత బలోపేతం చేసి ప్రభుత్వం అందిస్తున్న సేవలను అందించుటకు కృషి చేయాలని కోరారు.

ఈ సమావేశంలో ఏపీఎం చీకటి రాజకుమార్ మండల సమైక్య అధ్యక్ష, కార్యదర్శులు యమునా రేణుక అనిత లక్ష్మీ భవాని సీసీలు ప్రశాంత్, శంకరయ్య మోహన్ బాబు ఎల్లయ్య శ్రీనిధి మేనేజర్ రమేష్ ఎమ్మెస్ అసిస్టెంట్ స్వరూప కంప్యూటర్ ఆపరేటర్ బిర్రు అనూష మానస వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు మదూరి జ్యోతి, రజిత, సునీత ,మంజుల, సుమలత, నజీమా, మాధవి, అనితలు పాల్గొన్నారు.

పింగిళి కళాశాలలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అవగాహన సదస్సు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



వడ్డేపల్లి పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల లో సోమవారం కళా శాల ఎన్‌సీసీ విభాగ ఇంచార్జ్ డాక్టర్ కల్పన ఆధ్వర్యంలో జరిగిన అవ గాహన సదస్సుకు కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ఆచార్య బి. చంద్రమౌళి అధ్యక్షత వహించగా స్థానిక డి ఐ ఈ ఓ గోపాల్, రాజేష్, కౌశల్ మిశ్రా ఎన్సిసి క్యాడెట్లకు విద్యార్థులకు ఇండియన్ ఎయిర్ఫోర్స్ లో గల ఉద్యోగాల అవకాశాల కొరకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిర్ ఫోర్స్ సీనియర్ నాన్ కమిషన్ ఆఫీసర్ రాజేష్ మాట్లాడుతూ ఇండియన్ ఎయిర్ ఫోర్సులో ఉద్యోగాలు పొందడానికి కావలసిన అర్హతలు వాటి నియామకాలు వారికి వచ్చే జీతభత్యాల గురించి సదస్సులో వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ చంద్రమౌళి మాట్లాడుతూ అన్ని సేవలకన్నా దేశానికి చేసే సేవ ముఖ్యమైనదని తెలుపుతూ అర్హులైన విద్యార్థులందరూ తప్పకుండా వివిధ సైనిక దళాలలో జైన్ కావాలని విద్యార్థులను కోరారు. డిఐఈఓ గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఈ అవకా శాన్ని ఉపయోగించుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సువాసిని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రామకష్టారెడ్డి వందన సమర్పణ ఆఫీసర్ సీనియర్ అండర్ ఆఫీసర్ అవంతి జూనియర్ అండర్ ఆఫీసర్ దివ్యశ్రీ లతోపాటు ఎన్సిసి క్యాడెట్స్ తోపాటు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

మిర్చియార్డును సందర్శించిన తెలంగాణ రైతుసంఘం





నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ రైతు సంఘం ప్రతినిధులు సోమవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లోని మిర్చి యార్డును సందర్శించారు. ఈ సందర్భంగా రైతు సంఘం ప్రతినిధులు రైతులకు అందుతున్న మద్దతు ధర, పెట్టిన పెట్టుబడి వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం ప్రతినిధులు సోమిడి శ్రీనివాస్, ప్రొఫెసర్ కూరపాటి వెంకటరమణ, కాసర్ల రామ్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఈసారి వాతావరణ పరిస్థితులు అనుకూలించక పంట దిగుబడి పూర్తిగా తగ్గి రైతులపై పెట్టుబడి భారం పెరిగిందన్నారు. ఇతర జిల్లాలలోని వ్యవసాయ మార్కెట్లలో ధరలు స్థిరంగా లేకపోవడంతో అక్కడి రైతులు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు తమ పంట ఉత్పత్తులను తీసుకురావడం ఇక్కడ వ్యాపారులకు అవకాశంగా మారి, వారు చెప్పిన ధరకే పంటను అమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సంగయ్యను కలిసి మిర్చి ధరలపై చర్చించారు. మిర్చి రైతులకు న్యాయమైన ధర లభించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో రైతు కమిషన్ ఏర్పాటు చేయాలని, మార్కెట్లో ప్రాథమిక వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, మిర్చి క్వింటాకు రూ.30వేలతో ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సోమ రామ్మూర్తి, ఊరటి అంశాల రెడ్డి, మోకిడి పిరయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

మహిళా రైతుకు అస్వస్థత ...

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో సోమవారం ఓ మహిళ రైతు తీవ్ర అస్వస్థకు గురికాగా మార్కెట్ అధికారులు సకాలంలో స్పందించి చికిత్స చేయించారు. భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన సూర రమ అనే మహిళ రైతు సోమవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు 11బస్తాల మిర్చిని తీసుకువచ్చింది. ఉదయం ఎనిమిది గంటల సమయంలో ఆమె ఒక్కసారిగా అస్వస్థకు గురికాగా మార్కెట్ అధికారులు సిబ్బంది వెంటనే స్పందించి ప్రాథమిక చికిత్స చేయించిన అనంతరం ఎంజీఎం కు తరలించిచికిత్స చేయించారు.

రూ. 200 కోట్లతో వరంగల్‌లో టెక్నికల్ హబ్

- మంత్రి సురేఖకు అభినందనల వెల్లువ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగర పురోభివృద్ధికి రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ అందివచ్చిన ప్రతీ అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు. ఇదే కోవలో వరంగల్ జిల్లాలో టెక్నికల్ సెంటర్ ఏర్పాటుకు మంత్రి చేసిన ప్రయత్నాలు ఫలించాయి. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 20 టెక్నికల్ సెంటర్లను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించగా, అందులో ఒక టెక్నికల్ సెంటర్ (హబ్) వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలంలోని రంగశాయి పేటలో ఏర్పాటు కానుందనే వార్త వరంగల్ ప్రజలకు గొప్ప ఊరటను కలిగిస్తున్నది. మూడు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవంతో మంత్రి సురేఖ పట్టుదలతో చేసిన ప్రయత్నాలతో వరంగల్ లో టెక్నికల్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర మంత్రిమండలి అంగీకారం తెలిపింది. ఈ టెక్నికల్ సెంటర్ భవన నిర్మాణం, ప్లాంట్, యంత్రాల కూర్పు మొదలైన వాటి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.200కోట్లను పెట్టుబడిగా పెట్టనుంది. వరంగల్ లో స్థాపించనున్న ఈ సెంటర్‌ను విశేషమైన సామర్థ్యంతో నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలకు అధునాతన సాంకేతికను సమకూర్చడం, నైపుణ్యం కలిగిన మానవ వనరుల సష్టి, సాంకేతిక నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక, వ్యాపార సలహాలు అందించడం వంటి అంశాల్లో ఈ టెక్నికల్ సెంటర్ ప్రభావవంతమైన పాత్ర పోషించున్నది.

పలు రకాల పరిశ్రమలకు అవసరమైన సేవలను అనుసరించి టెక్నికల్ సెంటర్ శిక్షణా కార్యక్రమాలను చేపడుతుంది. నిర్మాణ, ఎలక్ట్రికల్, ఫౌండ్రీ, లెదర్, గ్లాస్, స్పోర్ట్స్ వంటి వివిధ రంగాలకు టెక్నికల్ సెంటర్లు సేవలను అందిస్తాయి. టెక్నికల్ సెంటర్ ఏర్పాటు వరంగల్ జిల్లా చరిత్రలో మైలురాయిగా నిలువనుంది. వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే టెక్నిలక్ సెంటర్ (హబ్) ఏర్పాటు ప్రకటనతో వరంగల్ జిల్లా ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. పట్టుదలతో వరంగల్ లో టెక్నికల్ సెంటర్ స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించిన మంత్రి సురేఖను ప్రజలు మనసారా అభినందిస్తున్నారు.

నూతన ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని వడ్లకొండలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కొరకు వడ్లకొండ వాస్తవ్యులు కరిమిళ్ళ సావిత్రి-చంద్రయ్య కుమారుడు జిల్లా పశుగణా భివృద్ధి సంస్థ వరంగల్ గోపాలమిత్ర సూపర్వైజర్ రఘువీర్-ఉమారాణి దంప తులు సోమవారం తమ వంతు సహాయంగా విరాళం రూ.51,116లు నగదు రూపకంగా మాజీ సర్పంచ్ అమడగాని రాజుయాదవ్‌కు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

విద్యా,వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పర్వతగిరి

ఈ నెల 11,12 తేదీలలో ఖమ్మం జిల్లాలో జరిగే రాష్ట్ర విద్యా,వైజ్ఞానిక సభలను జయప్రదం చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ పిలుపునిచ్చారు. మండలంలోని వివిధ పాఠశాలలను ఆయన ఆ సంఘం నాయకులతో కలిసి వివిధ సందర్శించారు. పర్వతగిరి,యు పి ఎస్ అన్నారం షరీఫ్, యు పి ఎస్ రోళ్ళకల్లు, పలు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయలతో సమావేసం నిర్వహించి వారిని విద్యావైజ్ఞానిక మహా సభలను విజయంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడు, జనగాం జిల్లా పూర్వ ఉపాధ్యక్షులు పి.సురేష్ బాబు,మహిళా నాయకురాలు స్వర్ణ లత, పర్వతగిరి మండల కార్యదర్శి కె.వెంకట రమణ ఎ. సుభాషిణి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాడు వేసిన శిలా ఫలకం తొలగింపు

నేడు అతికించడం మరిచారు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడలో 2017 లో అప్పటి ఎమ్మెల్యే ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హయాంలో ఉన్న గ్రామ పంచాయతీ ఆఫీస్ గ్రామ ప్రజలకు ప్రజాప్రతినిధులకు కూర్చోవడానికి స్థలము సరిపోనందున గ్రామ అభివద్ధి కొరకై కల్లెడ గ్రామపంచాయతీ నూతన బిల్డింగ్ కొరకు అప్పుడు ఉన్న గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రభుత్వ పాఠశాలలో పర్మిషన్ కోసం తీర్మానం చేసి అప్పుడు ఉన్న ఎమ్మెల్యే గారిని కోరగా కొత్త నూతన భవన నిర్మాణము మంజూరీ అయింది. కాగా 2017 నవంబర్ 1న వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ చేతుల మీదుగా నూతనంగా ఫౌండేషన్ శిలాఫలకం వేశారు.ఇప్పుడు అది తొలగించి గ్రామ పంచాయతీ భవనంనకు కావునమళ్లీ ఆ శిలాఫలకం పెట్టకపోవడంలో ఆంతర్యమేంటి అని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.

ఇది ప్రజాస్వామ్య పాలనకు వ్యతిరేకంగా చేయడమే తప్పా మరోటి లేదని పలువురు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా తొలగించిన ఆ శిలా ఫలకాన్ని అతికించి పెట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, డిఆర్వో వైవి.గణేష్ స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వివిధ సమస్య లపై 76వినతులు అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈవో వెంకటేశ్వరరావు, డిపిఓ జగదీశ్వర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేటు వైద్యం నిర్వహిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలి : డీవైఎఫ్ఐ

కాకతీయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో పనిచేస్తున్న ప్రభుత్వ వైద్యులు అక్కడ పనిచేయకుండా ప్రైవేటుగా వైద్యం నిర్వహిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి మాట్లాడాతూ ప్రభుత్వ వైద్యులు ప్రైవేటు వైద్యం నిర్వహించకూడదని గతంలోనే ప్రభుత్వం జీవో 119/2006 విడుదల చేసిందని వారు పనిచేసే చోట ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉండాలని 2022 సంవత్సరంలో డిఎంహెచ్ఓ సర్క్యులర్ జారీ చేశారని, జీవోలను, అమలు చేయకుండా తుంగలోకి తొక్కుతూ, ధనార్జనే ధ్యేయంగా కొంతమంది ప్రభుత్వ వైద్యులు వ్యవహరిస్తున్నారన్నారు. చాలామంది నిరుపేదలు వైద్యం కోసం వస్తే అక్కడ డాక్టర్లు లేకపోవడంతో, ప్రైవేటు హాస్పిటల్ ను సంప్రదిస్తున్నారు. నిరుపేదలకు అత్యాధునికమైన వైద్య సౌకర్యాలతో ఏర్పాటుచేసిన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో పనిచేసే వైద్యులు ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటూ, ప్రైవేటు సేవ చేస్తున్న వారిపై, చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తుంది.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, ఉపాధ్యక్షులు మంద సుచందర్, సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి పాల్గొన్నారు.

హైదరాబాదు పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి :

గత బీఆర్ఎస్ ప్రభుత్వ అండదండలతో ధర్మసాగర్ మండలం ఎలుకుర్తిలో రెండు పంటలు పండే దళితుల భూములను బలవంతంగా సేకరిస్తున్న హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై చట్ట రీత్యా చర్యలు తీసుకోని దళిత రైతు కుటుంబాలకు న్యాయం చేయాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ కోరారు. సోమవారం కలెక్టరేట్లలోని ప్రజావాణిలో బాధితులతో కలిసి అదనపు కలెక్టర్ రాధికగుప్తాకు వినతిపత్రం అందించారు.

ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, నాయకులు గాజుల రాజు,నరేష్, ఎల్కుర్తి గ్రామ దళిత భూ పోరాట నాయకులు మాదాసి అబ్రహాం, మోజేస్,రవి, బిక్షపతి, కిశోర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను పునరుద్ధరించాలి

గత రెండేండ్లుగా మూతపడిన మడికొండ గ్రామ గ్రంథాలయాన్ని పునరుద్ధరించాలని పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. మడికొండ, రామన్నపేట, గీసుగొండలో గ్రంథాలయాలు మూతపడ్డాయని అధికారులు తక్షణమే వాటిని తెరిపించాలని వేదిక అధ్యక్షులు కరేటి శంకర్ రావు, జి.రాజయ్య,ఎ.కుమార స్వామిలు కోరారు.

నర్సంపేట జిల్లా ఆసుపత్రిలో మౌలిక వసతులు సమకూర్చండి

- మెడికల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ విమలథామస్

నవతెలంగాణ-వరంగల్

నర్సంపేట జిల్లా ఆసుపత్రి లో మెడికల్ కాలేజ్ మొదటి సంవత్సరం నిర్వహణకు మౌలిక వసతులు వెంటనే సమకూర్చాలని రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ విమల థామస్ ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తో కలసి 250 పడకలతో నిర్మాణంలో ఉన్న జిల్లా ఆసుపత్రి నర్సంపేట పనుల పురోగతి పై, ఆసుపత్రిలో తాత్కాలికంగా మెడికల్ కాలేజ్ నిర్వాహనకు మౌలిక సదుపాయాల కల్పన పై నర్సంపేట ఆర్డిఓ కష్ణవేణి తెలంగాణ రాష్ట్ర వైద్య సేవల మరియు మౌలిక వసతుల అభివద్ధి సంస్థ ఎస్ సి దేవేందర్ కుమార్, డీఈ రాజశేఖర్ , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ కిషన్, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె నర్సంపేట జిల్లా ఆసుపత్రి మ్యాప్ ను పరిశీలించి బ్లాక్ వైస్ ఆసుపత్రి, మెడికల్ కాలేజ్ నిర్వహణపై తగు సూచనలు చేశారు. నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి వైద్య కళాశాలలో తరగతులు, ఆసుపత్రి ఏప్రిల్ నెలలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 250 పడకలతో నిర్మాణం ఉన్న నర్సంపేట జిల్లా ఆసుపత్రిలోని 3 బ్లాక్ లలో ఒక బ్లాక్ కళాశాల కొరకు, 2 బ్లాక్స్ లతో పాటు నర్సంపేట ఏరియా ఆసుపత్రి వినియోగించాలని అన్నారు. అనంతరం విమల థామస్ నర్సంపేట ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిత్యం పర్యవేక్షిస్తూ నిర్దేశిత గడువులోగా నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.